# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 29 నవంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 12


## ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారు?

దిలావర్‌పూర్‌కు వస్తే తేల్చుకుందాం రా..: కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్

2లో



# గజ.. గజ

## పంజా విసురుతున్న చలి



-తగ్గుతున్న ఉష్ణోగ్రతలు

-తగ్గిన విద్యుత్ వాడకం.

-మూలనపడ్డ కూలర్లు.. ఏసీలు.

-షట్టర్లు, మంకీ క్యాప్‌లకు పెరిగిన డిమాండ్.



చలి పంజా విసురుతుంది. నాలుగైదు రోజులుగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. ఈ మేరకు వాతావరణ శాఖ అధికారులు కూడా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టినట్లు పేర్కొన్నారు. వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో పగలు రాత్రి ఉష్ణోగ్రత లు గణనీయంగా తగ్గిపోతున్నాయి. చలి తీవ్రత పెరగడంతో ప్రజలు గజ్జున వణుకుతున్నారు. కూలర్లు, ఏసీలు మూలనపడ్డాయి. తిరిగి వేసవి కాలంలోనే వాటిని ఉపయోగించను న్నారు. విద్యుత్ వినియోగం కూడా తగ్గింది. రాత్రి వేళల్లో ఫ్యాన్లు కూడా వేసుకోని పరిస్థితి. బిర్రుగా రెండు దుప్పట్లు కప్పుకుంటే తప్ప చలి ఉండి తట్టుకునే పరిస్థితి ఏర్పడింది. మందపు బ్లాంకెట్ కొనుగోలు చేసుకుంటున్నారు. చలి నుండి తట్టుకునేందుకు కావలసిన చర్యలు తీసుకుంటున్నారు. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గి చలి తీవ్రత పెరుగుతుంది. పగటి సమయములో కూడా చల్లటి గాలులు వీస్తున్నాయి. దీంతో చలి ప్రభావానికి ప్రజలు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనంపై వెళ్లలేని పరిస్థితి నెలకొంది.

- వైరా, (నినాదం న్యూస్):

రాత్రి 7 దాటిందంటే చలి తీవ్రత పెరుగుతుంది. కార్లు తదితర వాహనాలలో రాత్రి వేళల్లో ఏసి కూడా ఉపయోగించుకోలేని పరిస్థితి ఏర్పడింది. మునుముందు మరింత ఉష్ణోగ్రత తగ్గి చరిత్ర తీవ్రత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఎంతోమంది ప్రజలు దగ్గు జలుబు బారిన పడుతున్నారు. పలువురు జ్వరాలకు గురవుతున్నారు. ఆరోగ్యంపై చలి పంజా ప్రభావం చూపుతుంది. గ్రామాలలోజనం చలికి వణికి పోతున్నారు. ముఖ్యంగా ఈ చలికి వృద్ధులు అత్యంత జాగ్రత్త ఉండాలి. రెండు సంవత్సరాలలోపు పిల్లలు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఎంత

2లో



## మూసీ ప్రాజెక్టుతో రియల్ వ్యాపారం

### హరీశ్‌రావు



హైదరాబాద్: ప్రజలు, పార్లమెంటును సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ మంత్రి రేవంత్ రెడ్డే అని తెలిపారు. సంబంధిత శాఖ మంత్రి సంతకంతోనే పార్లమెంటుకు సమాధానం వెళ్తుందని పేర్కొన్నారు. అంటే ఆయనకు తెలిసి కూడా కేంద్రానికి తప్పుడు సమాచారం అందించారని మండిపడ్డారు. కొత్తగా ఇండ్లను కూల్చబోమని అంటున్నారని.. మరి కూల్చిన వాటి సంగతేంటని ప్రశ్నించారు. వాళ్లు అనుభవించిన క్షోభ సంగతి ఏంటని నిలదీశారు. హైడ్రా పేరిట పేదల ఇండ్లను కూల్చారని హరీశ్‌రావు తెలిపారు.

వివరాలు 9లో

## విద్యార్థులకు నాణ్యత లేని భోజనం..

గురుకుల సిబ్బందికి కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చివాట్లు

కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు

వివరాలు 11లో



## ఎఫ్‌బీఐ ఛార్జిషీట్‌లో నా పేరు ఎక్కడా లేదు



వివరాలు 9లో

# మూసీ ప్రాజెక్టుతో రియల్ వ్యాపారం : హరీశ్‌రావు



**హైదరాబాద్:** ప్రజలు, పార్లమెంటును సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ మంత్రి రేవంత్ రెడ్డే అని తెలిపారు. సంబంధిత శాఖ మంత్రి సంతకంతోనే పార్లమెంటుకు సమాధానం వెళ్తుందని పేర్కొన్నారు. అంటే ఆయనకు తెలిసి కూడా కేంద్రానికి తప్పుడు సమాచారం అందించారని మండిపడ్డారు. కొత్తగా ఇండ్లను కూల్చబోమని అంటున్నారని.. మరి కూల్చిన వాటి సంగతేంటని ప్రశ్నించారు. వాళ్లు అనుభవించిన క్షోభ సంగతి ఏంటని నిలదీశారు. హైడ్రా పేరిట పేదల ఇండ్లను కూల్చారని హరీశ్‌రావు తెలిపారు. చిన్న పాప పుస్తకాలు తెచ్చుకుంటా అంటే ఊరుకోకుండా.. ఇండ్లు కూల్చేశారని.. దీనికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. పరిహారం ఇచ్చినా సరే వారు పడిన బాధ పోదని అన్నారు. కట్టుబట్టలతో ఇండ్ల నుంచి బయటకు గెంటేశారని.. మూసీ విషయంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. కూలిన ఇండ్లకు నష్టపరిహారం ఎలా చెల్లిస్తావని ప్రశ్నించారు. దుందుడుకు చర్యలతో పేదల ఉసురు తీసుకుంటున్నావని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. రాష్ట్రం పరువు తీస్తున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిహారం ఇచ్చేవరకు ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వదిలిపెట్టదని స్పష్టం చేశారు. 280 కుటుంబాల ఇండ్లను కూల్చేసినమని అంటున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఓల్డ్ మలక్‌పేట శంకర్‌నగర్‌లో ఒక ఇంట్లో 16 కుటుంబాలు ఉంటున్నాయని తెలిపారు. ఆ ఇల్లు కూల్చేసి, కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తే వాళ్లు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. మానవత్వంతో ఇండ్లు ఇస్తున్నామని పార్లమెంటుకు చెప్పారని.. మానవత్వంతో కాదు.. హక్కుగా ఇవ్వాలని చెప్పారు. ఇల్లు పొందడం నిర్వాసితుల రాజ్యాంగ హక్కు అని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో సోనియా గాంధీని బలి దేవత అన్నాడని.. ఇప్పుడు తల్లి అంటున్నాడని హరీశ్‌రావు విమర్శించారు. నిజంగా ఆమె మీద గౌరవం ఉంటే సోనియా గాంధీ తెచ్చిన భూసేకరణ చట్టం 2013ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. మూసీ బాధితులకు పరిహారం విషయంలో పార్లమెంటుకు చెప్పిన అంశాలపై చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. ఎక్కడికి రావాలో ముఖ్యమంత్రి చెప్పాలని సవాలు విసిరారు. బుల్డోజర్ ఎక్కించి చంపుతా, తొక్కుతా అంటూ ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం కాదని హరీశ్‌రావు అన్నారు. దీనికి ఎక్కడికి రావాలన్నా సిద్ధమేనని బహిరంగ చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. టీవీ చానల్‌కు వెళ్దామా.. సచివాలయానికి రావాలా అని అడిగారు. అఖిలపక్ష సమావేశం పెట్టాలని కేటీఆర్ చెప్పారని.. తాను కూడా చెప్పానని గుర్తుచేశారు. అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టలేదని నిలదీశారు. పార్లమెంటును తప్పుదోవ పట్టిస్తున్నావని.. సోనియాగాంధీని తప్పుదోవ పట్టిస్తున్నావని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. మూసీ పునరుజ్జీవానికి తాము వ్యతిరేకం కాదని హరీశ్‌రావు తెలిపారు. మూసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. మూసీ ముసుగులో రాష్ట్ర ప్రభుత్వ నిధులు కొల్లగొట్టడానికి వ్యతిరేకమని చెప్పారు. మూసీ ప్రాజెక్టు ప్రారంభించిందే కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అని తెలిపారు. అవాసత్వాలు చెప్పడం మీద పార్లమెంటులో ప్రివిలేజ్ మోషన్ ఇస్తామని చెప్పారు. మూసీ పేదల పక్షాన న్యాయస్థానాలకు వెళ్తామని అన్నారు. చట్టం ప్రకారం ఆ పేదలకు సాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మూసీ పేదల పక్షాన అసెంబ్లీలో కూడా పోరాడతామని స్పష్టం చేశారు. మూసీ బాధితులకు పూర్తిగా అండగా ఉంటామని.. పోరాటం చేస్తామని తెలిపారు.

## మరోసారి ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

**నేడు ఏఐసీసీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం**



**హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ నెల 29న ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశానికి ఏఐసీసీ పెద్దలు, పార్టీ అగ్రనేతలు, కాంగ్రెస్ పాలిత ముఖ్యమంత్రులు, ముఖ్యనేతలు హాజరు కానున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సీడబ్ల్యూసీ సమావేశానికి హాజరు కానున్నారు. ఇందుకోసం ఆయన ఢిల్లీకి వెళ్తున్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రి దామోదర రాజనర్సింహ కూడా ఈ సమావేశానికి హాజరవుతున్నారు.

# గజ.. గజ



జాగ్రత్తలు తీసుకుంటే అంత మంచిదని వైద్యం సూచిస్తున్నారు. ఉదయం లేవగానే దుప్పటి తీస్తే.. చదివి కొరికేస్తుంది. గ్రామాలలో ఎంతోమంది చలి మంటలు వేసుకుంటున్నారు. డిసెంబర్ వచ్చే జనవరి నెలల్లో మరింత చలి తీవ్రత పెరిగే అవకాశం ఉండడంతో ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యశాఖ అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు.. చిన్నపిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలని పేర్కొంటున్నారు. జ్వరాలు.. దగ్గు.. జలుబుతో ఎంతోమంది ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. చలి వాతావరణంలో పిల్లలపై ఎక్కువగా వైరల్ ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందని డాక్టర్లు అంటున్నారు. హైపో తేర్మియా అంటే శరీరం చల్లబడడంతో సమస్యలు వస్తాయంటున్నారు. అందుకే పిల్లలు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. చలికాలంలో పిల్లల్లో ఆకలి సైతం మందకిస్తుంది. ఈ క్రమంలో పిల్లలు మరింత నిరసపడిపోతారు. వారి చర్మం కూడా ఎండిపోతుంది. దురద పెరుగుతుంది.. పెదాలు పగిలి మంటతో బాధపడతారు. అంతేకాకుండా ఆస్తమా ఉన్నవారు చలి బారిన పడితే మరింత ఎక్కువవుతుంది. బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ కూడా దాడి చేసే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరిస్తున్నారు. అనారోగ్యానికి గురైతే వెంటనే ఆసుపత్రులకు వెళ్లాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. గోరివెచ్చని నీరు తాగాలని సూచిస్తున్నారు. చలిగాలి చెవుల్లోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంటున్నారు. వెచ్చని దుస్తులు ధరించి చలి బారిన నుండి బయటపడాలంటున్నారు. గ్రామాలలో చలి తీవ్రతకు తట్టుకునేందుకు డాక్టర్లు పలు సూచనలు ఇస్తున్నారు. వృద్ధులు.. పిల్లలు ఇండ్లకు పరిమితం కావడం మంచిది అంటున్నారు. చలికాలం ఉదయం ఎనిమిది గంటలకు ముందు.. సాయంత్రం 6 గంటల తర్వాత పిల్లలను బయట తిప్ప వద్దు అంటు న్నారు. ఇంట్లో పెద్ద వాళ్లకు దగ్గు జలుబు ఉంటే చిన్నపిల్లలకు దూరంగా ఉండాలి. లేకపోతే మాస్క్ ధరించాలి. దగ్గు జలుబుతో పాటు జ్వరం వస్తే పిల్లలను డాక్టర్లనుసంప్రదిం చాలని సూచిస్తున్నారు. ఆస్తమాఉన్న పిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలి. కూల్ డ్రింక్స్.. స్వీట్స్.. ఐస్ క్రీములు తినకూడదు. ఏది ఏమైనాప్పటికీ రాత్రి బయటికి వెళ్లాలంటే జనం జంకుతున్నారు. చలిగాలులు కూడా వీస్తూ ఉండడంతో ప్రజలకు ఏమి పాలు పోవడం లేదు. చలికాలం నుండి గట్టెక్కేందుకు అన్ని రకాల చర్యలను జాగ్రత్తలను తీసుకుంటున్నారు. ఉదయం ఎనిమిది గంటల తరువాత ప్రయాణాలు ప్రారంభించి సాయంత్రం ఆరు గంటల లోపు ఇంటి ముఖం పడుతున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణం చేయలేని పరిస్థితి ఏర్పడింది.

# ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారు?

**దిలావర్‌పూర్‌కు వస్తే తేల్చుకుందాం రా..: కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్**



**హైదరాబాద్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి సీతక్క సవాల్ విసిరారు. నిర్మల్ జిల్లాలోని దిలావర్‌పూర్‌కు రావాలని, ఇథనాల్ పరిశ్రమకు అనుమతులు ఎవరిచ్చారో అక్కడే తేల్చుకుందామన్నారు. అన్ని అనుమతులు ఇచ్చింది కేసీఆర్, కేటీఆరేనని ఆరోపించారు. కేటీఆర్ ఎక్కడెక్కడో తిరగడం వృథా అని, ఆందోళన జరుగుతున్న ప్రాంతానికే వెళ్దామన్నారు. ఎవరు అనుమతులు ఇచ్చారో అక్కడే తేల్చుదామన్నారు. సచివాల యంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... ఇథనాల్ కంపెనీకి గత ప్రభుత్వం అనుమతులిచ్చే నాటికి కంపెనీ డైరెక్టర్‌గా తలసాని శ్రీనివాస్ యాదవ్ తనయుడు తలసాని సాయి ఉన్నట్లు తెలిపారు. ఇథనాల్ కంపెనీ మరో డైరెక్టర్‌గా పుట్టా సుధాకర్ తనయుడు ఉన్నట్లు చెప్పారు. పుట్టా సుధాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వియ్యంకులని గుర్తు చేశారు. గతంలో గ్రామసభను నిర్వహిం చకుండానే ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. దిలావర్‌పూర్‌కు వచ్చేందుకు కేటీఆర్ సిద్ధమా? కాదా? చెప్పాల న్నారు. హాస్టళ్లలో వరుసగా జరుగుతున్న సంఘటనల వెనుక కుట్ర ఉందని భావిస్తు న్నట్లు చెప్పారు. కుట్రలపై విచారణ జరిపి కుట్రదారులను బయటపెడతామని హెచ్చరిం చారు. కుట్రలకు పాల్పడే అధికారులపై క్రిమినల్ చర్యలు పెడతామన్నారు. అవసరమైతే అధికారులను సర్వీసుల నుంచి తొలగిస్తామని స్పష్టం చేశారు. అన్ని విషయాలను ఆధారాలతో బయటపెడతామన్నారు. హాస్టళ్లలోని ఘటనల వెనుక తమకు అనుమానాలు ఉన్నాయని తెలిపారు.

1,190 పాయింట్లు

## నష్టపోయిన సెన్సెక్స్

**భారీ నష్టాలను మూటకట్టుకున్న దేశీయ స్టాక్ మార్కెట్లు**

**భారీ నష్టాల్లో ముగిసిన మార్కెట్లు**

**న్యూఢిల్లీ,** :దేశీయ స్టాక్ మార్కెట్లు ఈరోజు భారీ నష్టాలను మూటకట్టుకున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ అనుసరించనున్న విధానాలు, వాణిజ్య యుద్ధ భయాలు, అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై నెలకొన్న అనిశ్చితి మార్కెట్ల పతనానికి కారణమయింది. ఐటీ స్టాక్స్ లో అమ్మకాల ఒత్తిడి కూడా మార్కెట్లపై ప్రభావం చూపింది. ఈరోజు ట్రేడిరగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,190 పాయింట్లు నష్టపోయి 79,043కి దిగజారింది. నిఫ్టీ 360 పాయింట్లు కోల్పోయి 23,914కి పడిపోయింది. బీఎస్ఈ సెన్సెక్స్ లో ఇన్ఫోసిస్ (-3.46%), మహీంద్రా అండ్ మహీంద్రా (-3.36%), బజాజ్ ఫైనాన్స్ (-2.84%), అదానీ పోర్ట్స్ (-2.73%), హెచ్సీఎల్ టెక్నాలజీస్ టాప్ లూజర్లుగా ఉన్నాయి.

## ఇస్కాన్‌పై నిషేధానికి బంగ్లా హైకోర్టు నిరాకరణ



ఢాకా: ఇస్కాన్ సంస్థ కార్యకలాపాలను నిషేధించేందుకు బంగ్లాదేశ్ హైకోర్టు నిరాకరించింది. ఇస్కాన్ మాజీ సభ్యులు చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టు నేపథ్యంలో ఇస్కాన్‌పై నిషేధం విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను గురువారం విచారించిన హైకోర్టు.. ఇస్కాన్‌పై నిషేధం విధించేందుకు నిరాకరించింది. కాగా, చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టును బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ఖండించారు. ఆయనను అన్యాయంగా అరెస్టు చేశారని, వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాపై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు(ఐసీసీ)లో విచారణ జరపాలని తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ కోరారు. గురువారం ఆయనతో ఢాకాలో ఐసీసీ ప్రాసిక్యూటర్ కరీం ఏ ఖాన్ భేటీ అయ్యారు. హసీనాపై బంగ్లాదేశ్‌లో జరుగుతున్న విచారణతో పాటు ఐసీసీలోనూ విచారణ జరపాలని ఆయనను యూనస్ కోరారు.

# అక్షరమే ఆయుధమని మహిళా సమాజాన్ని మేల్కొల్పిన మహాత్ముడు జ్యోతిరావు పూలే

- త్వరలోనే యూనివర్సిటీ జ్యోతిభా పూలే కూడలిని సుందరికరిస్తాం
- బహుజనుల దేవుడు జ్యోతి భాపూలే
- పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్
- కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు




**కరీంనగర్, నవంబర్ 28(నినాదం న్యూస్) :** మహాత్మా జ్యోతిభా పూలే వర్ధంతిని పురస్కరించుకొని నేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంతో పాటు నగరంలోని శాతవాహన యూనివర్సిటీ పూలే విగ్రహం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట డిసిసి కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరైన నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , పులి ఆంజనేయులు గౌడ్ సంయుక్తంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని శాతవాహన యూనివర్సిటీ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు హాజరై జ్యోతిభాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ,భారతదేశ స్థితిగతులను మార్చిన వ్యక్తి, బహుజన పాఠశాలలను నెలకొల్పి, మహిళా అక్షరాస్యతకు బాటలు వేసిన మహాత్ముడు జ్యోతిబాపూలే. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ సైతం పూలే స్ఫూర్తితో రాజ్యాంగం రూపొందించడం జరిగింది. 18 వ శతాబ్దంలో అగ్రవర్ణాల పెత్తనంతో అణిచివేయబడ్డ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహా నాయకుడు, తన సిద్ధాంతాలతో స్వతంత్ర సంగ్రామంలో మహాత్మా గాంధీ దృష్టిని ఆకర్షించిన ఘనత ఆయనది. నేడు ఆ మహాత్ముని వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. శాతవాహన యూనివర్సిటీ వద్ద గల జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసిన సుధా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కార్యక్రమానికి విచ్చేసిన పలువురు బీసీ సంక్షేమ సంఘం నాయకులు

ఈ కార్యక్రమాలలో జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు శ్రావణ్ నాయక్, సిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగంపల్లి బాబు, కాంగ్రెస్ నాయకులు రామిడి రాజిరెడ్డి, ధన్నా సింగ్, వంగల విద్యాసాగర్, సాయిరి దేవన్న, రామిడి తిరుపతి రెడ్డి, పోరండ్ల రమేష్, గుండా మల్లేశం, బాలబద్రి శంకర్, హస్తపురం రమేష్, మాదాసు శ్రీనివాస్, పొలాస వాసు, పడిశెట్టి భూమయ్య, బత్తిని చంద్రయ్య గౌడ్, నూనె గోపాల్ రెడ్డి, ఉరడి లత, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, హస్తపురం తిరుమల, పాల్గొన్నారు.

# ఉప్పెనై కదులుదాం, దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



**కుత్బుల్లాపూర్, నవంబర్ 28 (నినాదం న్యూస్) :** సమైక్య రాష్ట్ర సంకెళ్లను తెంచి, తల్లి తెలంగాణ విముక్తి కోసం బిఆర్ఎస్ అధినేత, ఉద్యమ నేత కెసిఆర్ 2009 నవంబర్ 29న చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను స్మరించుకుంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సూచనల మేరకు ఉప్పెనై కదులుదామని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించబోయే దీక్షా దివాస్ కార్యక్రమం విజయవంతం చేయుటకై కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జిహెచ్ఎంసిలోని డివిజన్లు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో సన్నాహక సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన తోనే అభివృద్ధి సాధ్యమని భావించిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ "తెలంగాణ వచ్చుడో... కెసిఆర్ సచ్చుడో" అనే ఉద్యమ పంథాలో తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను ఏకం చేస్తూ వారిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించి రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు అని అన్నారు. ఈ సన్నాహక సమావేశాల్లో భాగంగా.

**125 – గాజులరామారం డివిజన్.**
దీక్ష దివాస్ కార్యక్రమం విజయవంతం పై గాజులరామారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి అధ్యక్షతన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, ప్యాక్స్ డైరెక్టర్ పరిష శ్రీనివాస్ యాదవ్, ఇబ్రహీం ఖాన్, అజయ్ గుప్తా, నవాబ్, తారా సింగ్, తిరుపతి యాదవ్, సుజాత, దూలప్ప, చందు ముదిరాజ్, చందు గౌడ్, సురేష్, చిన్న బాబి, శివ భాస్కర్, మూసాఖాన్, సుధాకర్, ఉపేందర్ రెడ్డి, చెట్ల వెంకటేష్, నారాయణ, హనుమంతు నాయక్, ఆసిఫ్, గౌస్ సుధాకర్ పాల్గొన్నారు.

**130 – సుభాష్ నగర్ డివిజన్.**
దీక్షా దివాస్ కార్యక్రమ సన్నాహక సమావేశంలో భాగంగా సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి అధ్యక్షతన వారి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పలు కాలనీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**131 – కుత్బుల్లాపూర్ డివిజన్.**
దీక్షా దివాస్ కార్యక్రమ సన్నాహక సమావేశంలో భాగంగా మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, మహేష్, నజీర్, మధుకర్ రెడ్డి, వెంకటేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

**132 – జీడిమెట్ల డివిజన్.**
దీక్షా దివాస్ సన్నాహక సమావేశంలో భాగంగా 132 – జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సన్నాహక సమావేశంలో సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్, ఎల్లా గౌడ్,నరేందర్ రెడ్డి, సంపత్ గౌడ్, తోకల నగేష్ రెడ్డి, యేసు, ఆటో బలరాం, నదీమ్ రాయ్, అనిల్, బాల మల్లేష్, జిల్లా నాయకురాలు అరుణ, కల్పన, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నేటి దీక్ష దివాస్‌ను విజయవంతం చేయండి

**- వీణవంక మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుకా తిరుపతిరెడ్డి**



**జమ్మికుంట, నవంబర్ 28 (నినాదం న్యూస్) :** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, నేడు కరీంనగర్ లో నిర్వహించే దీక్ష దివాస్ ను విజయవంతం చేయాలని వీణవంక మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు జరగనున్న దీక్షా దివస్ కార్యక్రమం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట భారీ ఎత్తున చేపట్టనున్నామని దీనికి మండలంలోని టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు మహిళలు మాజీ ప్రజాప్రతినిధులు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు తెలిపారు.

## బీసీ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలేకు నివాళులు



**కరీంనగర్, నవంబర్ 28(నినాదం న్యూస్) :** బిసి సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం వద్ద ఉన్న జ్యోతిబాపూలే విగ్రహానికి పూల మాల వేసి బీసీ సంఘం నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, అంటరానితనం,కుల వ్యవస్థ నిర్మూలన తో పాటు మహిళోద్ధరణకు విశేష కృషి చేసిన భారత ప్రథమ సామాజిక తత్వవేత్త సమన్యాయ సత్యశోధకుడు జ్యోతిబాపూలే అని బడుగు, బలహీన,వర్గాల అభివృద్ధి కొరకు, విశేష కృషి చేశారని,విద్య ద్వారానే సామాజిక అసమానతలు తొలగిపోతాయని మహిళలకూ విద్య అవకాశం కల్పించిన పూలే ఒక గొప్ప సంఘసంస్కర్త ఆయన మార్గదర్శకాలు నేటి సమాజానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూప,బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల ఉమ మహేశ్వర్, యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, మహిళ విభాగం నగర అధ్యక్షురాలు సంద్ర సరిత,బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సైన్స్ సంబురాలు



**వికారాబాద్ నినాదం :** వికారాబాద్ జిల్లా సమీపంలోని కొత్తగడి ప్రభుత్వ పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి కార్యక్రమంలో సైన్స్ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు పలురకాల పోటీలు నిర్వహించారు పోటీలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా కోర్టు న్యాయమూర్తి సీతల్ చేతుల మీద సర్టిఫికేట్ లు అందజేశారు.ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.అనంతరం జీవపరిణామ సిద్ధాంత గ్రంథాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు యాదగిరి, శ్రీనివాస్ న్యాయవాది, రామచంద్రుడు, తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**మల్లాపూర్, నవంబర్ 28 (నినాదం న్యూస్) :** మల్లాపూర్ మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరి గాంధీ బాలికల విద్యాలయం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను, వంటశాల, స్టోర్ రూమ్ ను తనిఖీ చేశారు. ఫుడ్ ప్రొవిజన్స్ ని పరిశీలించారు. నాణ్యమైన భోజనం, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం గురించి తగు సలహాలు సూచనలు సూచించారు. భోజనం రోజూ వారి మెను ప్రకారం అందించాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం మెయిన్ గేట్ కోసం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా కలెక్టర్ కావలసిన ఎస్టిమేషన్ సిద్ధం చేయాలని ఆర్ డి ఓ కు ఆదేశించారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, టాయిలెట్లను శానిటేషన్ చేయించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, పాఠశాల నిర్వహణలో కానీ , భోజన ఏర్పాట్లలో కానీ ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ వెంట, ఆర్డీవో శ్రీనివాస్, డిఇఓ రాము, ఎమ్మార్వో వీర్ సింగ్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ముల్కనూరులో జ్యోతిరావు పూలే వర్ధంతి



**భీమదేవరపల్లి నవంబర్ 28 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమాదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం లో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని నిర్వహించడం జరిగింది.మహాత్మ జ్యోతిరావు పూలే పేద కుటుంబంలో పుట్టి భారతదేశంలోని మొట్టమొదటిసారిగా మహాత్మా అనే బిరుదును పొందడం జరిగింది అయన తరతరాలుగా సమాజంలోని అసమానతలను పారదోలడానికి జీవితాంతం పోరాడిన మహనీయుడు సమాజంలోని విద్య ద్వారానే నీతి నిజాయితీ మానవీయ విలువలు సంపద సమాజాల అభివృద్ధి జరుగుతాయని దాని కొరకు కృషి చేసిన మహనీయుడు ముఖ్యంగా తన భార్య ద్వారా భారత దేశంలోని మొట్టమొదటిసారిగా మహిళలకు పాఠశాలలు ఏర్పాటు చేశారు సతీసహగమన బాల్య వివాహాలు అంటరానితనం మొదలకు వాటిని పారదోరడానికి అనేక సంస్థలను సంఘాలను బలోపేతం చేసి అనేక రకాల కవితలను గ్రంథాలను గులాంగిరి మొదలగు వాటి ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేయడం జరిగింది వారికి భీమదేవరపల్లి మండలంలోని అన్ని పార్టీల నాయకులు ఘనంగా నివాళులర్పించారు ఇట్టి కార్యక్రమాన్ని డాక్టర్ ఎదలాపురం తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో పాల్గొన్న ప్రముఖులు మాజీ మండల అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్ , మాజీ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గజ్జల రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, ,కొత్తకొండ దేవస్థానం మాజీ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, యూత్ కాంగ్రెస్ నాయకులు జక్కుల అనిల్ యాదవ్, ఆదరి రవి, జాలి ప్రమోద్ రెడ్డి, నేతుల మోహన్ యాదవ్,అప్పని బిక్షపతి, చెప్యాల ప్రకాష్ , కొమ్ముల రవీందర్, బొల్లంపల్లి రాజు,సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా పూలే ఆశయాలు కొనసాగిద్దాం

**- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మైలారం సుబ్రహ్మణ్యం**



**చేవెళ్ల /షాద్నగర్ నవంబర్ 28 (నినాదం న్యూస్):** మహాత్మా పూలే వర్ధంతి సందర్బంగా చేవెళ్ల మండల కేంద్రంలోని జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షు లు మైలారం సుబ్రహ్మణ్యం మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జ్యోతిబాపూలే భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కొట్లాడి ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడారని ఆయన అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడన్నారు. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేశాడన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చని తెలిపారు. లాంగ్వేజ్ లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారని ఆయన మరియు ఆయన భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని, మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాల ద్వారా ప్రసిద్ధి చెందారన్నారు. పులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూనాలో ప్రారంభించారని ఆయన వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడన్నారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయులుగా ఈ దంపతులు నిలిచారని, విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా జ్యోతిరావు పూలే, తద్వారా తన సమాజం అభివృద్ధి సాధ్యమని పూలే భావించారని అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మారని వారి ఆశయాల సాధనలో తాము కూడా ప్రయాణిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్ ,చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్ తదితరులు, పాల్గొన్నారు

## ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న వంగర ఎస్సై



**భీమాదేవరపల్లి నవంబర్ 28 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు బుధవారం రాత్రి పట్టుకున్నారు. కరీంనగర్ జిల్లా సరిహద్దు కాత్రపల్లి నుండి భీమదేవరపల్లి మండలానికి అనుమతులు లేకుండా ఇసుక రవాణా జరుగుతుంది. టిఎస్03యుసి4002 నంబరు గల ట్రాక్టర్ లో అనుమతి లేని ఇసుక తరలిస్తున్నారు. పక్కా సమాచారంతో ఇసుక ట్రాక్టర్ పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై దివ్య తెలిపారు.

## హాస్టల్‌ను తనిఖీ చేసిన జిల్లా పంచాయితీ అధికారి



**భీమదేవరపల్లి నవంబర్ 28(నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మోడల్ స్కూల్ లోని బాలికల హాస్టల్ ను జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ వంటగదిని, విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని వండించాలని వంట మనిషికి సూచించారు. అనంతరం ముల్కనూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్లైన్ చేసే ప్రక్రియను పరిశీలించారు. సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు. ఇందులో ముల్కనూర్ పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్ ఉన్నారు.

# బంగారు ఆభరణాలు రికవరీ

**- బాధిత మహిళకు అప్పగించిన పోలీసులు**

**- గంగాధర ఎస్సై సిబ్బందిని అభినందించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి**



**కరీంనగర్, నవంబర్ 28(నినాదం న్యూస్) :** కరీంనగర్ గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన హీనా పర్వీన్ 30 గడిచిన బుధవారంనాడు తన తల్లితో కలిసి కరీంనగర్ నుండి ఆటో రిక్షా ఎక్కి లక్ష్మీదేవిపల్లికి బయల్దేరారు. ఇంటి దగ్గర దిగిపోయారు. బాధితురాలైన పర్వీన్ కాసేపటికే తన హ్యాండ్ బ్యాగు తప్పిపోయిందని గుర్తించి హుటాహుటిన గంగాధర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వెంటనే స్పదించిన ఎస్సై నరేందర్ రెడ్డి సిబ్బందిని అప్రమత్తం చేసారు.గాలింపు ప్రారంభించారు, అదేవిధంగా సైబర్ ఫోరెన్సిక్ నిపుణులు సిబ్బంది సహాయంతో గంటల వ్యవధిలో బాధితురాలు ప్రయాణించిన ఆటో ను గుర్తించిన పోలీసులు ఆమె బ్యాగును, అందులో 10 తులాల బంగారాన్ని గుర్తించిన పోలీసులు బాధితురాలికి బుధవారంనాడు అందించారు. 10 తులాల బంగారు ఆభరణాలు కలిగిన బ్యాగు అందులో మొబైల్ ఫోన్ ను గుర్తించి బాధితురాలికి అందించుటలో కృషి చేసినందుకు ఎస్సై నరేందర్ రెడ్డి , హెడ్ కానిస్టేబుల్ రాజయ్య , కృష్ణా రెడ్డి , కానిస్టేబుల్ మాణిక్యరెడ్డి, ప్రదీప్ లను గురువారం నాడు కమిషనరేట్ కార్యాలయం నందు పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి , రివార్డ్ లతో పాటు ప్రశంసాపత్రాలు అందజేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు.

# మహాత్మా పూలే పోరాటాన్ని కొనసాగిద్దాం

**- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం**



**చేవెళ్ల, నవంబర్ 28(నినాదం న్యూస్):** మహాత్మా పూలే వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిబాపూలే భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కొట్లాడి ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడారని ఆయన అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడన్నారు. దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్)ను ఏర్పాటు చేశాడన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చని తెలిపారు. లాంగ్వేజ్ లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారని ఆయన మరియు ఆయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులని, మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాల ద్వారా ప్రసిద్ధి చెందారన్నారు. పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూనాలో ప్రారంభించారని ఆయన వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడన్నారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన దేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయులుగా ఈ దంపతులు నిలిచారని, విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా జ్యోతిరావు పూలే, తద్వారా తన సమాజం అభివృద్ధి సాధ్యమని పూలే భావించారని అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మారని వారి ఆశయాల సాధనలో తాము కూడా ప్రయాణిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు మైలారం సుబ్రహ్మణ్యం ,చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్ ,ఎస్ ఎఫ్ ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్, బేగరి సత్తయ్య , దిశ రిపోర్టర్ ఏర్పుల ఆనంద్ తలారి రవి,బేగరి అజయ్ తదితరులు, పాల్గొన్నారు

# విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలి





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 28(నినాదం న్యూస్) :** విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కళ్యాణి అన్నారు. గురువారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్ దశ నుంచి విద్యార్థులు తమ యొక్క లక్ష్యాన్ని నిర్దేశించుకుని, సాధన కోసం నిరంతరం కృషి చేయాలని ఆమె సూచించారు. క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం ఎప్పటికైనా తమను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని ఆమె హితవు పలికారు. కళాశాలలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను అర్థం చేసుకొని, పరీక్షల్లో మంచి మార్కులు సాధించి కళాశాలకు పేరు తీసుకురావాలని ఆమె సూచించారు. అనంతరం విద్యార్థులు నృత్యాలతో, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రాందాస్, స్థానిక ఎస్ఐ మధుకర్ ,ప్రిన్సిపాల్ బాలకిషన్ రావు, అధ్యాపకులు అశోక్,రాజ్యం,శ్రీనివాస్ నాయక్,ప్రకాష్, ఆంజనేయులు, మోతీలాల్, రంజిత్,రాందాస్,రాము,రాంబాబు,పాపయ్య,రజిత,సమత, భాగ్యలక్ష్మీ, సుజాత, శ్రీవాణి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన




**ములుగు ప్రతినిధి, (నినాదం):** ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకుల కొరకు అపోలో ఫార్మసి హైదరాబాద్ సౌజన్యంతో సంక్షేమ భవన్ లో జిల్లా ఉపాధి కార్యాలయంలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేషస్పందన లభించింది.ఈ జాబ్మేళాకు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 28మంది నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు. జాబ్ మేళాకు హాజరై దరఖాస్తు చేసుకున్న వారి నుండి అర్హత సర్టిఫికెట్లు పరిశీలించి అర్హత గల నలుగురికి ఉద్యోగం అపాయింట్మెంట్ ఆర్డర్ ఇవ్వడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి కల్పన అధికారి తుల రవి మాట్లాడుతూ జిల్లా ఏజెన్సీ ప్రాంత యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, యువకులు పెద్ద ఉద్యోగం కొరకు కాలయాపన చేయకుండా దొరికిన ఉద్యోగంలో చేరి అనుభవాన్ని గడించాలని కోరారు. యువకులు వివిధ రంగాలలో పని చేస్తూ అనుభవాన్ని గడించి సొంతగా పరిశ్రమలు కంపెనీలు స్థాపించుట కొరకు ఆలోచన చేయాలని పిలుపునిచ్చినారు. ఈ సమావేశంలో అపోలో ఫార్మసీ హెచ్ఆర్ రఘుపతి, హనుమకొండ జిల్లా ఉపాధి అధికారి మల్లయ్య, రీజినల్ ఎంప్లాయిమెంట్ అధికారి రవీందర్తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశ సాధన కోసం అందరం కృషి

**- కార్పొరేటర్ రాము యాదవ్**

**అల్వాల్, నవంబర్ 28 (నినాదంన్యూస్) :** మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని గౌతమ్ నగర్ చౌరస్తా లో నిర్వహించిన వర్ధంతి వేడుకలలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బాల్యవివాహాల రద్దు అంటరానితన నిర్మూలన తోపాటు నిరక్ష రాసే అతను అక్షరాస్యతగా తీర్చిదిద్దిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎందుకు మగాడ లోకల్అన్నారు

# నేడు బీఆర్ఎస్ దీక్షాదివస్

- **ఉద్యమస్ఫూర్తిని రగిలించేలా బీఆర్ఎస్ ఏర్పాట్లు**
- **జిల్లాలకు ఇన్చార్జిల నియామకం**
- **అన్ని జిల్లా కేంద్రాల్లో అట్టహాసంగా కార్యక్రమాల నిర్వహణ**
- **హన్మకొండలో గులాబీ దళం కవాతు**
- **అమరవీరులకు.. ఉద్యమ నాయకులకు నివాళులు**
- **ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్సీ వాణీదేవి**

**వరంగల్ బ్యూరో(నినాదం):** మలిదశ ఉద్యమాన్ని మలుపుతిప్పిన రోజు.. నాటి ఉద్యమనేత కేసీఆర్ ప్రాణత్యాగానికి తెగించిన రోజు 2009 నవంబర్ 29.. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రజ్వలింపజేసి, తెలంగాణ సాధనకు అంకురార్పణ చేసి, చరిత్రలో అజరామరంగా నిలిచిన ఈ రోజును బీఆర్ఎస్ ప్రతియేటా దీక్షా దివస్గా పాటిస్తున్నది. రేపటితో దీక్షా దివస్కు పదిహేనేండ్లు పూర్తవుతుండగా నాటి ఉద్యమస్ఫూర్తిని ప్రజల్లో మళ్లీ రగిలించేలా దీక్షా దివస్ను అన్ని జిల్లాకేంద్రాల్లో ఘనంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది. అధికారం కోల్పోయిన తర్వాత తొలిసారి నిర్వహి స్తున్న వేడుకలను పార్టీ ప్రతిష్టాత్మకంగా భావిస్తోంది. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 33 జిల్లాలకు దీక్షాదివస్ ఇన్చార్జిలను నియమించగా.. మూడు రోజులపాటు అన్ని జిల్లా కేంద్రాల్లో చేపట్టిన సన్నాహక సమావేశాలు నేటితో ముగిశాయి. ఈక్రమంలోనే రేపటి దీక్షాదివస్ను అట్టహాసంగా జరిపేందుకు గులాబీ దళం సిద్ధమైంది. ప్రతి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో దీక్షా దివస్ చేపట్టనున్నారు. వరంగల్ జిల్లాలో పార్టీ కార్యాలయం లేకపోవడంతో నగరంలోని ఓ ఫంక్షన్ హాల్లో వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇన్చార్జిల నేతృత్వంలో ఈ కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

**ముగిసిన సన్నాహక సమావేశాలు..** నాటి ఉద్యమన్ని గుర్తు చేసుకుంటూ, తెలంగాణ సమాజాన్ని ఐక్యంచేసిన సందర్భాన్ని స్మరించుకుంటూ, ఆ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో మళ్లీ రగిలించేలా దీక్షా దివస్ను చేపదుతామని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పటికే స్పష్టంచేశారు. అలాగే, అన్ని జిల్లాకేంద్రాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు. దీక్షాదివస్ విజయవంతం కోసం ఈనెల 26న అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ సన్నాహక సమావేశాలు, 27, 28 తేదీల్లో ఏర్పాట్లకు కసరత్తు పూర్తిచేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని జిల్లాకేంద్రాల్లో ఇన్చార్జిలు పార్టీ కార్యాలయాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించారు. కాగా, వరంగల్ జిల్లా పార్టీ ఆఫీస్ లేకపోవడంతో నగరంలోని ఓ ఫంక్షన్ హాల్లో సన్నాహక సమా వేశం ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు లేకపో వడంతో దీక్షాదివస్ ఇన్చార్జి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. నేటి కార్యక్రమాలు కూడా అక్కడే నిర్వహించనున్నారు. కేటీఆర్ పిలుపునందుకొని దీక్షాదివస్ను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు కసరత్తు చేస్తున్నాయి.

**హన్మకొండలో భారీ ర్యాలీ..** తెలంగాణ వచ్చుడో... కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతో తన ప్రాణాలనుసైతం లెక్కచేయకుండా ఉద్యమ నాయకుడు కేసీఆర్ తెలంగాణ సాధనే లక్ష్యంగా నవంబర్ 29, 2009న ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు దీక్షాదివస్ను రేపు ఘనంగా నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 10:30 నిమిషాలకు బాలసముద్రంలోని పార్టీ జిల్లా కార్యాలయం నుంచి అదాలత్ లోని అమరవీరుల స్థూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించను న్నారు. అదాలత్లోని అమరవీరులకు, నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహానికి, బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులర్పించనున్నారు. మధ్యాహ్నం పార్టీ కార్యాలయంలో దీక్షా దివస్ కార్యక్రమం – సాంస్కృతిక, ఫొటో ఎగ్జిబిషన్, వక్తల ఉపన్యాసాలు ఉంటాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ లక్ష్మీ కాంతరావు హాజరుకానున్నారు. అతిథులుగా శాసనమండలి సభ్యులు, మాజీ శాసనసభ్యులు, మాజీ చైర్మన్లు హాజరుకానున్నారని వినయ్భాస్కర్ తెలిపారు.

**దీక్షాదివస్ కార్యక్రమాల వివరాలు..** ఉదయం 10.30 నిమిషాలకు బాలసముద్రం పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా అదాలత్ లోని అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ 10.30 – 10.45 అదాలత్లోని అమరవీరులకు నివాళు లు 10.45 – 11 నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహానికి, బాలసముద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులు 11.15 – మధ్యాహ్నం 2 గంటల వరకు బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో దీక్షా దివస్ కార్యక్రమం – సాంస్కృతిక, ఫొటో ఎగ్జిబిషన్, వక్తల ఉపన్యాసాలు ఉంటాయి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ శాసనమండలి సభ్యురాలు సురభి వాణీ దేవి గారు, రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ లక్ష్మీ కాంత రావు హాజరు అవుతారు, అతిథులుగా గౌరవ శాసనమండలి సభ్యులు, మాజీ శాసనసభ్యులు, మాజీ చైర్మన్లు హాజరవుతారు.

## ప్రజాపాలన విజయోత్సవాలపై కళాయాత్ర



**ములుగు ప్రతినిధి, (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6 గ్యారంటీల పథకాల ప్రజల్లో చైతన్యం కల్పించడానికి ఈనెల 19 నుండి డిసెంబర్ 7 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ములుగు సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి పర్యవేక్షణలో తెలంగాణ సాంస్కృతిక సారధి ఎండి రహీముద్దీన్ కళా బృందం గురువారం ములుగు మండలం కాసిందేవిపేట, దేవగిరిపట్నం, జగ్గన్నపేట గ్రామాలలో ఆరు గ్యారంటీల పథకాలను వివరిస్తూ కళాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఒక్కో పథకాన్ని వివరిస్తూ ఆటపాటలతో చైతన్యం కల్పించారు. ప్రజలు మూఢనమ్మకాలను నమ్మొద్దని పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని పాటల ద్వారా వివరించారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి సద్వినియోగపరుచుకోవాలనే ఉద్దేశంతో ప్రజాపాలన విజయోత్సవాల కళాజాత నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు రహీముద్దీన్, మార్త రవి, రాగుల శంకర్, రేలా విజయ్, అమ్మ పాట తిరుపతి ,గోల్కొండ నరేష్, శ్రీలత, శోభ, పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్ల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి,28(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో రాబోయే రెండు సంవత్సరములకు గాను గురువారం ఎన్నికలు నిర్వహించబడ్డాయి. అందులో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా చిలువేరు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఓజ్జల వెంకటేశ్వర్, కోశాధికారిగా బోనగిరి రమాకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రత్నం రావుజి, ఉపాధ్యక్షులుగా తోట నాగభూషణం, మైలారపు మురళీధర్, సంయుక్త కార్యదర్శిగా తూదూరు వెంకట రమణ, గోడిసెల సంతోష్ కుమార్ గౌడ్ ఎన్నికయ్యారు. స్టేట్ కమిటీ ఉపాధ్యక్షులు రేణికుంట్ల శివకుమార్, జాయింట్ సెక్రటరీ గజ్జల సురేష్, ఈసీ మెంబర్ కొలిపాక వెంకటేశ్వర్, సెక్రటరీ తూదూరు కిషోర్ కుమార్ ను రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున శాలువలతో ఘనంగా సన్మానించారు.

## దీక్షాదివస్‌ను విజయవంతం చేయాలి



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ఈనెల 29న జరుగు దీక్షా దివస్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఉద్యమకారులు సీనియర్ నాయకులు జయప్రదం చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోలెపు శ్రీనివాస్ కోరారు. ఈనెల 29న దీక్ష దివస్ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరుగు దీక్ష దివస్ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా అన్ని గ్రామ కమిటీ అధ్యక్షులు ఉద్యమకారులు కార్యకర్తలు మహిళ నాయకురాలు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కేయూపై సీఎం ప్రత్యేక దృష్టి

**- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**







**వరంగల్ బ్యూరో, నినాదం (న్యూస్) :** కాకతీయ యూనివర్సిటీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సమకాలీన భారతదేశంలో సామాజిక సంస్థల ద్వారా ప్రపంచీకరణ, అభివృద్ధి మరియు సామాజిక పరివర్తనపై కాకతీయ యూనివర్సిటీ లో సామాజిక విభాగ ఆధ్వర్యంలో సెనేట్ హాల్‌లో నిర్వహించిన సెమినార్‌కి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన కాకతీయ యూనివర్సిటీలో సెమినార్‌కు హాజరై ప్రసంగించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేయూపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. గతంలో కంటే అన్ని రంగాల్లో యూనివర్సిటీ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సమకాలిన ప్రపంచంలో మారుతున్న నవీన కాలానికి అనుగుణంగా పరివర్తన ఉండాలని కోరారు. అంతక ముందు కాకతీయ యూనివర్సిటీ ఆవరణలో మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ కె.ప్రతాప్ రెడ్డి, ప్రొఫెసర్లు వెంకట నారాయణ, ఘంటా చక్రపాణి, గణేష్, ఉమా మోహన్, హనుమంత్ రావు, మనోహర్, మల్లికార్జున రెడ్డి, రాములు, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, ఆనంద్, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలు





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 28(నినాదం న్యూస్) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వివిధ మండల కేంద్రాలలో గ్రామాలలో జ్యోతి బాపులే వర్ధంతి వేడుకలు గురువారం జరుపుకున్నారు. జ్యోతిబాపూలే చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కౌటాల మండలంలోని ముత్యంపేట, కౌటాల, చింతలమానేపల్లి మండలం డబ్బా బారెగూడ, కాగజ్నగర్, బెజ్జూరు, దహేగాం, సిర్పూర్ మండలాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాలి సంఘం నాయకులు మాట్లాడుతూ సామాజికఉద్యమ పితామహుడు మహాత్మ జ్యోతిబాపూలే అన్నారు. 1848 నుండి 1897 వరకు మహాత్మ జ్యోతిబాపూలే దంపతులు స్త్రీ విద్య కోసం, సమ సమాజ నిర్మాణం కోసం, సామాజిక న్యాయం కోసం, బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతి కోసం ఆజన్మాంతం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్తలన్నారు. వారి సేవలను గుర్తించి ప్రభుత్వం వారికి భారతరత్న తో గౌరవించాలని వారు డిమాండ్ చేశారు.పూలే దంపతుల సేవలను విస్తృతంగా ప్రచారం చేసి సామాజిక న్యాయం కోసం ప్రభుత్వాలు పాటుపడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జ్యోతిబాపూలే వర్ధంతిని చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3, వర్ధంతి మార్చ్ 10 ని కూడా అధికారికంగా నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాలి సంక్షేమ సంఘం నాయకులు, యువజన సంఘం నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వెంటనే చేయాలి

**ములుగు ప్రతినిధి, (నినాదం):** మద్దతు ధర అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వెంటనే చేయాలని రాష్ట్ర రైతు సంఘం బృందం కోరారు. గురువారం ములుగు మండలం కాసిందిపేట, జంగాలపల్లి, అంకన్న గూడెం, సర్వాపూర్ సెంటర్లోని ధాన్యం కుప్పలను వారు పరిశీలించారు. రైతులు ప్రభుత్వ సెంటర్లలో ధాన్యాన్ని ఆరబోసి 25 రోజులు గడుస్తున్నా మ్యాయిశ్చర్ వచ్చిన ప్రభుత్వం షరతులకు అనుగుణంగా ధాన్యాన్ని తూర్పాల పోసిన నేటి వరకు కొనుగోలు చేయకుండా రైతులను పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తడిసిన ధాన్యం కొంటామని మాయమాటలు చెప్పి 25 రోజులు గడుస్తున్న నేటికి ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కొనుగోళ్లలో ఆలస్యంచేస్తే రైతులను సమీకరించి ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా



కన్వీనర్ ఎండి అంజాద్ భాష, రైతు సంఘం నాయకులు కట్ల నరేష్ ఎన్నెన్నో శ్రీకాంత్, మహారాజు రవి, ఎండి లియాకతాలి, నరేష్, పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కేసు నమోదు

**జమ్మికుంట, నవంబర్ 28 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం వెంకటేశ్వర్ల పల్లె గ్రామ పరిధిలో ఉన్న ఎస్ ఆర్ కె డైరీలో పనిచేసే తన జీతం డబ్బులు ఇవ్వాలని ఎస్ ఆర్ కే డైరీ ఉద్యోగి ఎర్రం శెట్టి కృష్ణారావును అడగగా కులం పేరుతో దూషించారని పుల్లూరి సమ్మయ్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం, వెంకటేశ్వర్ల పల్లె గ్రామంలో ఉన్న ఎస్ ఆర్ కె పాల కేంద్రంలో గత నాలుగు నెలలుగా రామంచ రాజు అనే వ్యక్తి పనిచేస్తున్నాడు. అతనికి ఎస్ఆర్కె డైరీ ఉద్యోగి మూడు నెలల జీతం ఇచ్చారని ఇంకొక్క నెల జీతం రావాల్సి ఉండగా ఆ జీతం కొరకు రామంచ రాజు మామ పుల్లూరి సమ్మయ్య సంస్థ ఉద్యోగి ఎర్రం శెట్టి కృష్ణరాజుకు ఫోన్ చేసి అడగగా మీ దళితులు చేయబట్టి మా సంస్థలో గొడవలు అవుతున్నాయి మీ జాతే అంతా అంటూ దూషించాడని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

# సర్వే వివరాలను స్పష్టంగా నమోదు చేయాలి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 28(నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో సేకరించిన కుటుంబ సభ్యుల వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని కౌటాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న సర్వే వివరాల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో ప్రత్యేక అధికారులు, సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లను నియమించి జిల్లాలోని అన్ని కుటుంబాల వివరాలను నిర్దిష్ట నమూనాలో పొందుపరిచిన అంశాల ప్రకారం పూర్తి స్థాయిలో సేకరించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో సేకరించిన సమాచారాన్ని నమోదు చేయడంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇచ్చి ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆపరేటర్లు ప్రతి రోజు వారికి కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో చేయాలని, ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా వివరాల నమోదులో శ్రద్ధ వహించాలని సూచించారుజిల్లాలోని చింతల మానేపల్లి మండలం రవీంద్ర నగర్, కౌటాల మండలం సాండ్ గాం గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. రైతుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు నిబంధనలు పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తెలిపారు. ప్రభుత్వం సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సన్నరకం, దొడ్డురకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయాలని, సన్నరకం ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణాధికారులు గుర్తించి ధృవపత్రం జారీ చేయాలని తెలిపారు. క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు చెల్లించడం జరుగుతుందని, కొనుగోలు చేసిన వెంటనే రైతుల వివరాలు ట్యాబ్‌లలో నమోదు చేయాలని, సంబంధిత రైతుల ఖాతాలలో త్వరితగతిన నగదు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో 17 శాతం కంటే తక్కువగా తేమ శాతం ఉండాలని, తాలు, మట్టిగడ్డలు లేకుండా నిబంధనలను పాటిస్తూ నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని, కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం మౌళిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాలలో తూకం, తేమ యంత్రాలు, త్రాగునీరు, నీడ, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, కొనుగోలు సమయంలో సంబంధిత రైతులకు రశీదు జారీ చేయాలని సూచించారు.కౌటాల మండల కేంద్రంలోని ఆశ్రమ బాలుర పాఠశాలను సందర్శించి పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, మూత్రశాలలు, పరిసరాలు, రిజిస్టర్లు, ఆహార సామాగ్రి నిల్వలు, భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన సామాగ్రిని వినియోగించాలన్నారు.వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని, కార్యచరణ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని తెలిపారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కౌటాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి తనిఖీ చేశారు. సిబ్బంది రిజిస్టర్ లను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత గురించి వైద్యాధికారి జిల్లా అదనపు కలెక్టర్ కు తెలిపారు. కొరతగా ఉన్న మందుల కోసం ఇండెంట్ పెట్టుకోవాలని వైద్య అధికారికి ఆయన సూచించారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను వెంటనే పూర్తి చేయాలి



**చౌటుప్పల్, నవంబరు 27 (నినాదంన్యూస్):** చౌటుప్పల్‌లో అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను గురువారం నాయకులు సందర్శించారు. అదేవిధంగా ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో బాధితులైన చిరు వ్యాపారాలను కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం చేపట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం అసంపూర్తిగా మిగిలిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో అటకెక్కిందన్నారు. సంవత్సరం నుండి ఎలాంటి నిధులు తేలేక చౌటుప్పల్‌లోని అధికార పార్టీ నాయకులు అలసత్వం చేస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం వల్ల చౌటుప్పల్ అభివృద్ధి 10 సంవత్సరాలు వెనుకబడిపోయిందన్నారు. చౌటుప్పల్ లో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్న సందర్భంలో రోడ్డుకు ఇరువైపున ఉన్న వందలాది చిరు వ్యాపారుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందన్నారు. కూరగాయ వ్యాపారులకు ఏ విధంగా కేటాయించారో చిరు వ్యాపారులకు తక్షణం ఆస్థలాన్ని కేటాయించాలని, లేనిచో వందలాది కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. త్వరితగతిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పూర్తి చేసి కూరగాయల, వీధి వ్యాపారులకు అందుబాటులోకి తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో దూడల బిక్షంగౌడ్ , కంచర్ల గోవర్ధన్ రెడ్డి, చినుకుని మల్లేష్ యాదవ్ ,పోలోజు శ్రీధర్ బాబు,దాసోజు బిక్షమాచారి ,కట్ల కృష్ణ ,ఉడుగు యాదయ్య గౌడ్ ,ఊడుగు వెంకటేశం ,కాసుల వెంకటేశం, పబ్బు వంశీ ,పుష్పాగుల నాగరాజు,ఎల్లంకి పాండు,మారగొని గణేష్,కానుగు శేఖర్ , ఒరగంటి భానుప్రకాష్, కొండూరు దుర్గయ్య,గోశిక నరహరి ,బాతరాజు లింగస్వామి, చిరు వ్యాపారులు బోదుల యాదగిరి, నూనె నర్సమ్మ , శ్యామల రాజేశ్వరి ,మాస సుధాకర్ ,పాలకూర అండాలు , పందారపు పుష్పమ్మ ,ఎద్ల మంజుల ,బోయ పాపమ్మ ,మామిళ్ళ యాదయ్య,కే.వినయ్‌కుమార్ ,బోయ అండాలు, కే నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# 46వ రోజు కొనసాగిన అన్నదాన కార్యక్రమం



**కోదాడ (అనంతగిరి), నవంబర్ 28(నినాదం న్యూస్):** తెలంగాణా శబరిమల గా పేరు గాంచిన అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో 48 రోజులపాటు కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 46 వ రోజు అన్న దాతలుగా కోదాడ వాస్తవ్యులు బోడేపూడి ప్రసాద్‌రి దంపతులు, అనంతగిరి వాస్తవ్యులు లికొమెర సతీష్ దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య,యరసాని మన్మధ కుమార్,వల్లాపురపు కాంతారావు,పాలిక నరసింహారావు, ఈదుల యాదగిరి, మరియు దీక్షా స్వాములు, భక్తులు సుమారుగా 200 మంది భక్తులు పాల్గొన్నారు.

## దుకాణ సముదాయాలను వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలి



**చింతపల్లి, నవంబర్ 28(నినాదం న్యూస్) :** మండలంలోని మాల్ మార్కెట్ యార్డ్ లో ప్రభుత్వం నిర్మించిన దుకాణ సముదాయాలను వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కోరారు.మండలంలోని మాల్ మార్కెట్ యార్డ్ లో అంతకుముందు ఆయన ట్రాన్స్ఫార్మర్లు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కూరగాయల మార్కెట్ న ఒకే దగ్గరికి చేర్చడం జరిగిందని తెలిపారు. దుకాణ సముదాయాలను అందరూ సద్విని చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్, రవి నాయక్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, కోశాధికారి కొండల్ యాదవ్,మాజీ జడ్పీటీసీ జంగిడి నర్సింహా యాదవ్,హరి నాయక్,మాస భాస్కర్, యాంగిరేకుల గోవర్ధన్, వైస్ ఎంపీపీ యాది గౌడ్, దొంతం వెంకట్ నర్సింహా రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్,ముచ్చర్ల యాదగిరి, రవీందర్ గౌడ్,ఆంధ్ర రాజేష్ ,మాజీ ఎంపీటీసీ సదానందం,గోవింద్ రవి, ఒరుగంటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై బెదిరింపులకు దిగితే ఉద్యమిస్తాం

**-ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు**

**-జర్నలిస్టులపై బెదిరింపులకు దిగిన డీఈఓపై చర్యలు తీసుకోవాలి**

**కోదాడ, నవంబర్ 28(నినాదం న్యూస్):** పత్రిక స్వేచ్ఛను హరించేలా అధికారులు ప్రవర్తిస్తున్నారని, ప్రజలకు జవాబు దారి తనంగా ఉండాల్సిన అధికారుల పనితీరును ప్రశ్నిస్తున్న జర్నలిస్టులపై మాటల దాడికి దిగడం సమంజసం కాదని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు.సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారిని కె. అశోక్ కుమారును సస్పెండ్ చేయాలని గురువారం ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల,పట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ దురుసుగా పవర్తిస్తూ మాట్లాడడం సరికాదన్నారు. ప్రభుత్వ విద్యను భ్రష్టు పట్టిస్తూ, ప్రభుత్వ ఉపాధ్యాయులను గాలికి వదిలేసి, తనకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ, అవినీతి అక్రమాలకు విక్రమార్కుల్లా చేస్తున్నటువంటి విద్యాశాఖ అధికారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ , విజ్ఞప్తి చేస్తున్నాం. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా విలేకరులపై ఎవరైనా దురుసుగా ప్రవర్తిస్తే జర్నలిస్టులంతా ఉద్యమం చేస్తామంటూ హెచ్చరించారు.

## ఫీజు వేధింపుల తాళలేక విద్యార్థిని ఆత్మహత్యాయత్నం...

**విద్యార్థులతో చెలగాటమాడుతున్న నర్సింగ్ కళాశాల?**

**కోదాడ,నవంబర్ 28(నినాదం న్యూస్):** కళాశాల ఫీజు వేధింపులు తట్టుకోలేక ఓ విద్యార్థిని ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన కోదాడ పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. బాధితులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..అస్సాం రాష్ట్రానికి చెందిన నర్గస్ పర్విన్ అనే యువతి స్నేహ నర్సింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం హాస్టల్లో ఉండి చదువుతుంది. కాగా కళాశాల యాజమాన్యం ఫీజు చెల్లించాలని ఇబ్బందులు గురి చేసారని ఆ వేధింపులు తట్టుకోలేక హ్యాండ్ శానిటైజర్ తాగి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించినట్లు తెలిపారు. కళాశాలలో విద్యార్థిని శానిటైజర్ బుధవారం రాత్రి తాగడంతో హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి వార్డెన్ తీసుకొని వచ్చారు.అప్పటి నుండి ట్రీట్మెంట్ జరుగుతూనే ఉంది.కానీ యాజమాన్యం స్పందించలేదని బంధువులు ఆరోపిస్తున్నారు.దీనిపై టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు రాగా టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి కళాశాలను సందర్శించి విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడానికి కారణాలను సహ విద్యార్థులను అడిగి తెలుసుకొని బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామని తెలిపారు.దీనిపై కళాశాల యాజమాన్యాన్ని వివరణ అడగగా కళాశాల ఫీజు అడిగడం వలన ఈ విధంగా చేసుకుంది అని తెలిపారు.




# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## - వైభవంగా ప్రజా విజయోత్సవాలు

**వరంగల్ బ్యూరో, నినాదం (న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని కాకతీయ మెడికల్ కాలేజీ ఎన్ ఆర్ ఐ మిలీనియం ఆడిటోరియం లో సమాచార పౌర సంబంధాలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవాలను కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డితో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగానే ప్రజల సంక్షేమానికి గ్యారెంటీలను అమలు చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. వివిధ ప్రదర్శనలతో ఆడిటోరియం ప్రాంగణమంతా సందడిగా మారింది.

# వాడ వాడరా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు




**అల్వాల్, నవంబర్ 28 (నినాదం న్యూస్)** మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి అంబేద్కర్ నగర్ పూలే విగ్రహం వద్ద ఆయనకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఏ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథిగా తెలంగాణ సాంస్కృతిక రంగం చైర్మన్ వెన్నెల గద్దర్ పాల్గొన్నారు, అనంతరం ఆమె మాట్లాడుతూ కుల వివక్ష అంటరానితనంపై పోరాడి బడుగు బలహీన వర్గాలకు హక్కులు మహిళలకు విద్య అవకాశాలు కల్పించిన గొప్ప సంఘ సంస్కర్త అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్, అశోక్ రెడ్డి, చంద్రశేఖర్, సి ఎల్ యాదగిరి, సురేందర్ రెడ్డి యాద లయ్య శివకుమార్, సంజీవ్ కుమార్, రాజసింహారెడ్డి, నాగేశ్వరరావు, బలవంత రెడ్డి, సంతోష్ రెడ్డి, లింగం కేబుల్ శేఖర్ నజీర్ శకుంతల నాయుడు రమాదేవి నిర్మల లావణ్య తదితరులు పాల్గొన్నారు


# అంతా డిజిటలే...

**కోదాడ,నవంబర్ 28 (నినాదం న్యూస్):** 2016 సంవత్సరం రూ.500, రూ.2 వేల నోట్ల రద్దు అనంతరం మారుతున్న కాలానికి అను గుణంగా వచ్చిన సాంకేతికను అందిపుచ్చుకొని పట్టణాలు, పల్లెలు డిజిటల్ మనీ దిశగా పరుగులు పెడుతున్నాయి. చిన్నమొత్తం నుంచి పెద్దమొత్తం వరకూ ఆన్లైన్ చెల్లింపుల ద్వారానే లావాదేవీ లు కొనసాగుతున్నాయి. వివిధ లావాదేవీల నిర్వ హణకు నోట్లను తీసుకెళ్ళాల్సిన అవసరం లేకుండా చిల్లర సమస్య తలెత్తకుండా డిజిటల్ ప్రక్రియ ద్వారా చెల్లింపులు చేస్తున్నారు.

**అన్ని చోట్లా డిజిటల్ మనీ...**

పట్టణాలు, గ్రామాలు మారుమూల పల్లెల్లో సైతం ఆన్లైన్లో నగదు చెల్లింపులు జరుగుతు న్నాయి. కిరాణం, గల్లీ కొట్టులు, పెంట్రోల్ బంకులు, వస్త్ర దుకాణాలు, మెడికల్ షాపులు, బంగారు దుకాణాలు, రోడ్డు పక్కన చిరు వ్యాపారులు, చివరకు బస్సు, రైళ్ళలో ప్రయాణికులు సైతం డిజిటల్ మనీ ద్వారా లావాదేవీలునిర్వహిస్తున్నారు. రోడ్ల వెంట ఉన్న చిన్నపాటి చిరువ్యాపారులు కూడా ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎంలు అందుబాటులో ఉండటంతో వాటి ద్వారానే నగదు లావాదేవీలుఅధికమవుతున్నాయి.

**చిల్లర సమస్యకు చెక్...** ప్రజలు తమ ఆండ్రాయిడ్ యాపిల్ ఫోన్లలో యూపీఐ







యాప్ ను డౌన్లోడ్ చేసుకొని చిల్లర చెల్లింపులు జరుపుతున్నారు. గతంలో రూపాయి, 2, 5 రూపాయల కాయిన్లకు డిమాండ్ ఉండేది. హోటళ్ళు, కిరాణ దుకాణాల్లో చిల్లర అవసరమున్నా లభ్యత అంతంత మాత్రంగానే ఉండేది. దీంతో 100 రూపాయల చిల్లర కోసం వ్యాపారులు 10 రూపాయల కమీషన్ ఇచ్చి మరీ తీసుకునేవారు. ప్రస్తుతం చిల్లర అవసరం లేకుండా డిజి టల్ మనీతో చెల్లింపులు చేస్తున్నారు.

**అప్రమత్తంగా లేకపోతే గుల్లే..!**

వివిధ వస్తువుల కొనుగోలుకు ఆన్లైన్ చెల్లిం పులు ఎంత పెరిగాయో సైబర్ నేరగాళ్ళు అంతే స్థాయిలో విజృంభిస్తున్నారు. లింకులు పంపివీటిని క్లిక్ చేయాలని ప్రజలను తప్పుదోవ పట్టిస్తు న్నారు. ఆన్లైన్ చెల్లింపులపై అవగాహన లేని కొందరు ప్రజలు సైబర్ నేరగాళ్ళ ఉచ్చులోపడుతున్నారు. తెలియకుండా లింకులను క్లిక్ చేసి వారి ఖాతాల్లో నగదును ఆక్రమార్కులకు అప్పనంగా అప్పగిస్తున్నారు.

**అప్రమత్తంగా ఉండాలి : అనంతగిరి ఎస్సై, నవీన్ కుమార్**

ప్రతి చిన్న లావాదేవీ లనూ ప్రజలు ఆన్లైన్ ద్వారా పేమెంట్ చెల్లిస్తున్నారు. సైబర్ నేర గాళ్ళు అమాయక ప్రజలకు లింకులు పెట్టి వారి ఖాతాల్లో నగదును విత్ డ్రా చేసుకుం టున్న సంఘటనలు చాలా జరు గుతున్నాయి. వీటి పట్ల అనంతగిరి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. డబ్బులకు సంబంధించి ఎలాంటి లింకులనూ ఓపెన్ చేయకుండా తెలియని వ్యక్తులు ఓటీపీ అడిగితే అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# జ్యోతిరావు పూలే ఆశయం కొనసాగిస్తాం

## - టీజేఎస్ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ ఆర్కె



**చేవెళ్ల నవంబర్ 28 (నినాదం న్యూస్ ):** సామాజిక తత్వవేత్త, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతీరావు పూలే ఆశ యాలను కొనసాగిద్దామని టీజేఎస్ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ (ఆర్కే) రామకృష్ణ పేర్కొన్నారు.గురువారం మహాత్మా జ్యోతీరావు పూలే వర్ధంతి సందర్భంగా షాబాద్ పట్టణ కేంద్రంలోని పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళిఅర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బడుగు, బలహీన వర్గాల విద్యకోసం అహర్నిషలు కష్టపడ్డ గొప్ప వ్యక్తి పూలే అని, ఆయన సేవలు మరువలేనివన్నారు. అంతేకాకుండా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో చెందు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడలకు ఆదర్శ స్కూల్ విద్యార్థి ఎంపిక



**మహాముత్తారం, నవంబర్ 28. (నినాదం న్యూస్):** డిసెంబర్ 01న మంచిర్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థి ఎంపికైనట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పూతల సమ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 23న జరిగిన జిల్లాస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ జావిలింగ్ త్రో లో మహాముత్తారం మండలం స్థంభంపల్లి (పీ.పీ)గ్రామానికి చెందినసాయి రిత్విక్ ఎంపికైనట్లు తెలిపారు. గారేపల్లి ఆదర్శ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న రిత్విక్ చదువుతో పాటు ఆటల్లో ప్రతిభ కనబర్చి మంచిర్యాలలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికకు కోచ్ గా వ్యవహరించిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుడు పసుల శ్రీకాంత్, రవికుమార్, పీఈటీ వెంకటేష్, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన రిత్విక్‌కు ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ కరుణాకర్, కరెస్పాండెంట్ కార్తిక్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలోని స్వయంభూ శ్రీ కేతేశ్వర - కంకలమ్మ దేవి అమ్మవార్ల జాతర ధ్వజస్తంభ జెండాను భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ గురువారం ఆవిష్కరించారు. అదేవిధంగా 2025 క్యాలెండర్ ను కూడా ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 28(నినాదం న్యూస్):**



# ఎఫ్‌బీఐ ఛార్జిషీట్‌లో నా పేరు ఎక్కడా లేదు

- నాకు లంచం ఆఫర్ చేసినట్టు ఎక్కడ్కెనా ఉందా
- నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు
- అదానీని చాలాసార్లు కలిశా..
- చంద్రబాబు నాకు సన్మానం చేయాలి
- రాష్ట్రంలో అదానీకి చాలా ప్రాజెక్ట్‌లు ఉన్నాయి
- అదానీతో భేటీకి, విద్యుత్ ఒప్పందాలకు సంబంధం లేదు
- తప్పుడు ఆరోపణలపై పరువు నష్టం దావా వేస్తా
- నా పరువు ప్రతిష్ఠలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారు
- తప్పుడు ప్రచారం చేసిన వారికి లీగల్ నోటీసులు ఇస్తాం
- అమెరికాలో పెట్టిన కేసు గురించి నాకు తెలియదు
- బ్కెడెన్ పేరు ఉంటే ఆయనను అడుగుతారా?
- అదానీ వ్యవహారంపై వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వివరణ



**అమరావతి:** ఆంధ్రా రాజకీయాల్ని కుదిపేస్తున్న అదానీ వ్యవహారంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తొలిసారి స్పందించారు. తాడేపల్లి నివాసంలో మీడియాతో మాట్లాడిన జగన్.. చాలా అంశాలపై స్పష్టత ఇచ్చారు. ఎఫ్‌బీఐ ఛార్జిషీట్‌లో తన పేరు ఎక్కడా లేదని వివరించారు. తనకు లంచం ఆఫర్ చేసినట్టు ఎక్కడ్కెనా ఉందా అని ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అదానీని చాలాసార్లు కలిశా. రాష్ట్రంలో అదానీకి చాలా ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. అదానీతో భేటీకి, విద్యుత్ ఒప్పందాలకు సంబంధం లేదు. తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తా. నా పరువు ప్రతిష్ఠలు దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారు. తప్పుడు ప్రచారం చేసిన వారికి లీగల్ నోటీసులు ఇస్తాం. పరువు నష్టం దావాలు వేయబోతున్నాం. అమెరికాలో పెట్టిన కేసు గురించి నాకు తెలియదు. బ్కెడెన్ పేరు ఉంటే ఆయనను అడుగుతారా' అని జగన్ ప్రశ్నించారు. 'తక్కువ రేటుకు విద్యుత్ తీసుకొస్తే.. నన్ను పొగాల్సిందిపోయి.. నన్ను సన్మానించాల్సింది పోయి ఇవన్నీ అభాండాలు వేస్తున్నారు. 2.49 రూపాయలకు నేను కరెంట్ తీసుకొచ్చా. ధర్మం, న్యాయం ఉండాలి కదా.. మంచి చేసినోడి మీద రాళ్లు వేయడం ఏంటీ. ప్రభుత్వ ఖజానాకి భారం తగ్గించడం కూడా సంపద సృష్టే కదా?.. ఏమంటావ్ నారా చంద్రబాబు నాయుడు' అని జగన్ ప్రశ్నించారు. 'రాష్ట్రం తిరోగమనం వైపు పయనిస్తోంది. రెడ్‌బుక్ పాలనతో రాజ్యాంగానికి తూట్లు పొడిచారు. రాష్ట్రంలో లిక్కర్, ఇసుక స్కామ్‌లతో పాటు.. పేకాట క్లబ్బులే కనిపిస్తున్నాయి. కలెక్షన్ మెకానిజంతో మాఫియా నడుస్తోంది. ఆరోగ్యశ్రీలో రూ.2 వేల కోట్ల బకాయిలు ఉన్నాయి. విద్యాదీవెన లేక డ్రాపౌట్లు పెరుగుతున్నాయి.' అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. వాలంటీర్లకి రెట్టింపు వేతనం ఇస్తానని హామీలిచ్చిన చంద్రబాబు.. గెలిచాక ఉన్న ఉద్యోగాలకే ఎసరుపెట్టేశారు. గ్రామాల్లోనే వందలాది సేవలు అందిస్తూ గ్రామ స్వరాజ్యం సాధించాం. ప్రజలకి వ్యయ ప్రయాసలు లేకుండా గుమ్మం ముందుకే ప్రభుత్వాన్ని తీసుకొచ్చాం. ఐదేళ్లు అభివృద్ధి దిశగా అడుగులు వేసిన రాష్ట్రం.. ఆరు నెలలుగా తిరోగమనం దిశగా వెళ్తోంది' అని జగన్ విమర్శించారు. 'గడప వద్దకే మెరుగైన వైద్యాన్ని తీసుకొచ్చి.. ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేశాం. డేట్ చెప్పి మరీ పథకాలు అందించాం. ఏ ఒక్కర్నీ విస్మరించకుండా నిష్పక్షపాతంగా అందించాం. ఐదేళ్లు ఆరోగ్యశ్రీతో పేదోళ్ల ఆరోగ్యానికి భద్రతతో పాటు భరోసాగా నిలిచాం. సాధ్యమేనా అని ఎగతాళి చేసిన వాళ్లు ముక్కున వేలేసుకునేలా చేశాం. కార్పొరేట్ స్కూళ్లకి సర్కారు బడి పోటీని ఇవ్వగలదా? అనే పరిస్థితులను నుంచి కార్పొరేట్ స్కూళ్లు అసూయపడేలా ఐదేళ్లలో సర్కారు బడుల్ని తీర్చిదిద్దాం' అని జగన్ వ్యాఖ్యానించారు.

### ఇథనాల్ కంపెనీకి నా కుటుంబానికి

## ఎలాంటి సంబంధం లేదు

### మాజీ మంత్రి తలసాని



**హైదరాబాద్:** నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో ప్రతిపాదించిన ఇథనాల్ కంపెనీకి, తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తమకు వాటాలున్నాయని మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, పీసీసీ అధ్యక్షుడు అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు వాటాలున్నాయని నిరూపిస్తే వాళ్లకే రాసిస్తానని చెప్పారు. ఇథనాల్ కంపెనీ వద్దని అక్కడి గ్రామస్తులు ధర్నాలు చేస్తున్నారని, దానిపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాజమండ్రి దగ్గర ఒక డిస్టిలరీస్ కంపెనీలో 8 మంది డ్కెరెక్టర్లలో ఒకరిగా నా కుమారుడు ఉన్నారని, 2016లోనే దానికి రాజీనామా చేశాడన్నారు. అదే ఏడాది ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఏపీలో ఒప్పందం కుదిరిందని, ఆ తర్వాత దానిని రద్దు చేసుకున్నారని తెలిపారు. పాత పేపర్ పట్టుకుని తమపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇథనాల్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. దానికి కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వమే అనుమతి ఇచ్చినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమన్నారు. లగచర్లలో కేటీఆర్ కుట్ర చేశారని ప్రభుత్వం ఆరోపణలు చేసిందన్నారు. రాష్ట్రంలో అటెన్షన్ డ్కెవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అయిందని, రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల్లో వున్నారని చెప్పారు. శుక్రవారం అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ నిర్వహిస్తామని తలసాని చెప్పారు. రేపు ఉదయం నిమ్స్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేస్తామన్నారు. సాయంత్రం 4 గంటలకు బసవతారకం కేన్సర్ హాస్పిటల్ నుంచి ర్యాలీ నిర్వహిస్తామన్నారు. తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ దీక్షా దివస్ నిర్వహిస్తామని వెల్లడిరచారు. వేల మంది గులాబీ శ్రేణులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.

### మేనిఫెస్టోలో ప్రగల్భాలు పలికి..

## అమలుల్లో మాత్రం శూన్యం

**సక్కగా నడిచే స్కూళ్లన్నీ రేవంత్ పాలనలో అయోమయం**

**విద్యార్థులకు పురుగులన్నం పెడుతున్న కాంగ్రెస్ సర్కార్ : హరీశ్‌రావు**



**హైదరాబాద్:** ప్రతి చిన్న గ్రామానికి ప్రైమరీ స్కూల్, ప్రతి రెవెన్యూ గ్రామానికి అప్పర్ ప్రైమరీ స్కూల్, హైస్కూల్ ఏర్పాటు చేస్తామని అభయహస్తం మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రగల్భాలు పలికారని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం కాకముందే జీరో స్కూల్ పేరిట 1,899 స్కూల్‌లు, 10 మందిలోపు విద్యార్థులు 4,314 స్కూళ్లు మొత్తం కలిపి 6,213 స్కూల్స్‌ని శాశ్వతం గా మూసి వేసే ప్రణాళికలో భాగంగానే ఆ స్కూల్లో పనిచేసే 5,741 మంది టీచర్లను బదిలీ చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం 7,289 కోట్లతో మన ఊరు మన బడి, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం సన్న బియ్యంతో పౌష్ఠిక ఆహారం అందించారని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ సర్కారు వచ్చీ రాగానే సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం రద్దు చేయడం, మన ఊరు మన బడి ప్రోగ్రాం కొనసాగించకపోవడం, పురుగులన్నం, విషాహారంతో మధ్యాహ్న భోజనం వల్ల ప్రభుత్వ పాఠశాల పరపతి తగ్గి ఎన్‌రోల్‌మెంట్ తగ్గుతోందని పేర్కొన్నారు. ఒక్క సంవత్సరం లోనే 6,213 ప్రభుత్వ స్కూల్స్ మూత పడే దుస్థితికి రేవంత్ సర్కారు దిగజార్చిందని మండిపడ్డారు.

### అక్కడ 16 ఏళ్లలోపు పిల్లలకు

## సోషల్ మీడియా నిషేధం

**చట్టాన్ని రూపొందించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం**

**చట్టాన్ని ఆమోదించింది ఆస్ట్రేలియా సెనేట్**

**న్యూఢల్లీ:**చిన్నపిల్లలకు సోషల్ మీడియా వాడకాన్ని నిషేధిస్తూ ఆస్ట్రేలియా సెనేట్ గురువారం ఒక చట్టాన్ని ఆమోదించింది, ప్రపంచంలో ఇటువంటి చట్టాన్ని కలిగి ఉన్న మొదటి దేశంగా నిలిచింది. ఆస్ట్రేలియా సెనేట్ లో ఈ బిల్లుకు 34 ఓట్లు అనుకూలంగా, 19 ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి. అంతకుముందు ప్రతినిధుల సభలో ఈ బిల్లుకు అనుకూలంగా 102 ఓట్లు, వ్యతిరేకంగా 13 ఓట్లు వచ్చాయి. సెనేట్ లో ప్రతిపక్షాలు చేసిన సవరణలకు సభ ఇంకా ఆమోదం తెలపలేదు. కానీ అవి పాస్ అవుతాయని ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించినందున ఇది లాంఛనప్రాయమేనని తెలుస్తోంది.టిక్ టాక్, ఫేస్ బుక్, స్నాప్ చాట్, రెడ్డిట్, ఎక్స్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లను 16 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు వాడకూడదని ఈ చట్టం నిర్దేశిస్తుంది. 16 ఏళ్ల లోపు పిల్లలు ఈ వెబ్ సైట్ లలో ఖాతాలు కలిగి ఉండకుండా నిరోధించడంలో విఫలమైతే 33 మిలియన్ల అమెరికన్ డాలర్ల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ప్రైవసీ అడ్వకేట్లు, కొన్ని బాలల హక్కుల సంఘాల నుంచి ఈ నిషేధానికి వ్యతిరేకత ఎదురైనప్పటికీ 77 శాతం మంది ఈ చట్టాన్ని కోరుకున్నారని తాజా సర్వేలో వెల్లడ్కెంది. దేశంలోని అతిపెద్ద వార్తాపత్రిక ప్రచురణకర్త రూపర్ట్ మర్డోక్ కు చెందిన న్యూస్ కార్ప్ నేతృత్వంలో ఆస్ట్రేలియా దేశీయ మీడియా "లెట్ దెమ్ బి కిడ్స్ " అనే ప్రచారంతో నిషేధానికి మద్దతు ఇచ్చింది. ఏదేమైనా,ఈనిషేధం ప్రధాన మిత్రదేశం యున్కెటెడ్ స్టేట్స్ తో ఆస్ట్రేలియా సంబంధాలను దెబ్బతీస్తుంది, అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ పరిపాలనలో ప్రధాన వ్యక్తి అయిన ఎక్స్ యజమాని ఎలాన్ మస్క్ ఈ నెలలో ఒక పోస్ట్ లో "ఆస్ట్రేలియన్లకు ఇంటర్నెట్ అందుబాటును నియంత్రించడానికి ఇది బ్యాక్ డోర్ మార్గంగా అనిపించింది" అని అన్నారు. అయితే యూట్యూబ్‌ను స్కూళ్లలో ఉపయోగిస్తున్నందున నిషేధం నుంచి మినహాయించారు. వయోపరిమితి పరిశీలన పూర్తయ్యే వరకు ఈ చట్టాన్ని వాయిదా వేయాలని కంపెనీలు వాదించాయి. "ఇది గుర్రం ముందు బండి" అని డిజిటల్ ఇండస్ట్రీ గ్రూప్ మేనేజింగ్ డ్కెరెక్టర్ సునీతా బోస్ అన్నారు."మా వద్ద బిల్లు ఉంది, కానీ ఈ చట్టానికి లోబడి మొత్తం సేవలు ఉపయోగించాల్సిన సరైన పద్ధతుల గురించి ఆస్ట్రేలియా ప్రభుత్వం నుండి మాకు మార్గదర్శకత్వం లేదు" అని బోస్ అన్నారు.

## ఉభయ సభలు నేటికి వాయిదా

న్యూఢల్లీ: పార్లమెంట్ ఉభయసభల్లో వరుసగా మూడో రోజు కూడా రభస కొనసాగింది. అమెరికాలో అదానీ సంస్థపై కేసుకు సంబంధించి చర్చ చేపట్టాలని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంతో ఉభయసభల్లో గందరగోళం నెలకొంది. దాంతో ముందుగా ఉభయసభలను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభలు పునఃప్రారంభమైన తర్వాత కూడా ఉభయసభల్లో సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో సభలు రెండు రేపటికి వాయిదాపడ్డాయి.గురువారం ఉదయం లోక్‌సభ ప్రారంభం కాగానే ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణస్వీకారాలు చేశారు. వాయనాడ్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంకాగాంధీ వాద్రా, నాందేడ్ ఎంపీగా రవీంద్ర వసంత్‌రావు చవాన్ ప్రమాణం చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వారి చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆ తర్వాత ప్రతిపక్షాలు అదానీ అంశంపై చర్చకు పట్టబట్టడంతో రేపటికి వాయిదా వేశారు. రాజ్యసభలో కూడా అదే పరిస్థితి నెలకొనడంతో రేపటికి వాయిదా పడిరది.

## మీ పద్ధతి అస్సలు బాగాలేదు

**ప్రతిపక్ష నేతలపై రాజ్యసభ ఛ్కెర్మన్,**

**ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ ఆగ్రహం**



**న్యూఢల్లీ:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమై నేటికి మూడు రోజుల్కెంది. మూడు రోజుల నుంచి ఉభయసభలను అమెరికాలో అదానీ సంస్థపై కేసుల అంశం కుదిపేస్తుంది. అదానీ సంస్థపై కేసుల గురించి చర్చించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. దాంతో సభలు వాయిదాపడుతూ వస్తున్నాయి. గురువారం కూడా ప్రతిపక్షాల ఆందోళనల నడుమ ఉభయసభలు రేపటికి వాయిదాపడ్డాయి. ఈ క్రమంలో పెద్దల సభను రేపటికి వాయిదా వేసే ముందు రాజ్యసభ ఛ్కెర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ ప్రతిపక్ష సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఛాంబర్ కేవలం చర్చలకు వేదిక కాదని, అంతకంటే ఎక్కువని, సభ ప్రతిష్ఠను దిగజార్చే చర్యలకు పూనుకోవద్దని ధన్‌కర్ మండిపడ్డారు. పార్లమెంట్‌లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంపై చర్చలు జరగాలని అన్నారు. పార్లమెంటరీ వివాదం ప్రజాస్వామ్యాన్ని బలహీనం చేస్తుందని అసహనం వ్యక్తం చేశారు.

## దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు

న్యూఢల్లీ,: దేశ రాజధాని ఢల్లీలో భారీ పేలుడు సంభవించింది. ప్రశాంత్ విహార్ ప్రాంతంలోని పీవీఆర్ మల్టీప్లెక్స్ సమీపంలో గల ఓ స్వీట్ షాప్‌లో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది. పేలుడు ధాటికి చుట్టుపక్కల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గురువారం ఉదయం 11:48 గంటల సమయంలో స్వీట్ షాప్ వద్ద పేలుడు సంభవించినట్లు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందింది. సమాచారం అందగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ఈ మేరకు ఆ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ప్రమాద స్థలిలో తెల్లటి పొడి లాంటి పదార్థం దొరికినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడిరచారు.

## మోడీ హత్యకు ప్లాన్ అంటూ ఫోన్ కాల్

### అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం

న్యూఢల్లీ: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి హత్య బెదిరింపులు వచ్చాయి. ఓ మహిళ ముంబై పోలీసులకు ఫోన్ చేసి ఈ బెదిరింపులకు పాల్పడిరది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు పేర్కొంది. గురువారం ఉదయం ముంబై పోలీసు కంట్రోల్ రూమ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. ప్రధాని హత్యకు ప్లాన్ చేస్తున్నట్లు ఫోన్ చేసిన వ్యక్తి బెదిరించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఫోన్‌కాల్‌ను ట్రేస్ చేయగా.. 34 ఏళ్ల మహిళ ఈ బెదిరింపులకు పాల్పడినట్లు తేలింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడిన మహిళను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. సదరు మహిళ మానసిక పరిస్థితి బాగోలేదని పోలీసులు భావిస్తున్నారు.

## ఢిల్లీలో పెరిగిన చలి తీవ్రత

న్యూఢల్లీ: దేశరాజధాని ఢల్లీలో చలి తీవ్రత పెరిగింది. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. గురువారం ఉదయం అత్యంత శీతలమైన పరిస్థితులు నెలకొన్నాయి. భారత వాతావరణ శాఖ ప్రకారం.. ఢల్లీలో గురువారం ఉదయం ఉష్ణోగ్రతలు 10.1 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. సాధారణం కంటే 0.2 డిగ్రీలు తక్కువగా నమోద్కెంది. ఈ సీజన్‌లో ఇంత తక్కువ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఇదే తొలిసారి అని ఐఎండీ తెలిపింది. మరోవైపు ఇవాళ ఢల్లీలో గరిష్ట ఉష్ణోగ్రతలు 26 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. వాయువ్య దిశ నుంచి వీస్తున్న గాలులే ఉష్ణోగ్రతలు తగ్గడానికి కారణమని ఐఎండీ తెలిపింది. శుక్రవారం నాటికి 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. ప్రస్తుతం ఢల్లీ వాసులు చలి తీవ్రతకు గజగజ వణుకుతున్నారు. చలికి తోడు ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో కాలుష్య స్థాయిలు కూడా అధికంగానే ఉన్నాయి. నగరాన్ని దట్టమైన పొగమంచు కమ్మేసింది. కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. గురువారం ఉదయం 9 గంటల సమయానికి ఢల్లీ ఎన్సీఆర్‌లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 313గా నమోద్కెంది. ఇది చాలా పేలవమైన కేటగిరీ కిందకు వస్తుంది.

## ఫుల్ మెజారిటీ వచ్చినా ఎందుకు సీఎంను ఎంపిక చేయడం లేదు : సంజయ్‌రౌత్

ముంబై: మహారాష్ట్రలో ఎన్నికల ఫలితాలు విడుదల్కె రోజులు గడుస్తున్నా, మహాయుతి కూటమి ఫుల్ మెజారిటీ సాధించినా ఇంకా ముఖ్యమంత్రిని ఎందుకు ఎంపిక చేయడం లేదని ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన ఎంపీ సంజయ్ రౌత్ ప్రశ్నించారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఇతర కూటమి నేతలు తమ ముఖ్యమంత్రిని ఎందుకు ఎంపిక చేయలేదని రౌత్ నిలదీశారు. అదేవిధంగా మహారాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేపై కూడా సంజయ్ రౌత్ మండిపడ్డారు. శివసేన పేరుతో ఏక్‌నాథ్ షిండే బాలాసాహెబ్ పేరును రాజీకీయాలకు వాడుకుంటున్నారని, కానీ ఆయన పార్టీకి సంబంధించిన నిర్ణయాలు మాత్రం ఢల్లీలో జరుగుతున్నాయని విమర్శించారు. బాలాసాహెబ్ పేరుతో నిర్ణయాలు జరగాల్సింది ఢల్లీలో కాదని, ముంబైలో అని అన్నారు. బాలాసాహెబ్ థాకరే ఎన్నడూ బీజేపీ నేతలను కలవడం కోసం ఢల్లీకి వెళ్లలేదని, అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ లాంటి నేతలే ఆయనను కలిసేందుకు ముంబైకి వచ్చేవారని చెప్పారు. అసల్కెన శివసైనికులుగా తామెన్నడూ ఢల్లీకి వెళ్లి వాళ్లను (బీజేపీ నేతలను) భిక్షమడగలేదని ఎద్దేవా చేశారు.

## ఫుడ్ పాయిజన్ బాధాకరం : వాణీదేవి

**హైదరాబాద్,:** రాష్ట్రంలో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరగడం బాధాకరమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సురభి వాణీదేవి అన్నారు. విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని విమర్శించారు. విద్యార్థులు అర్థాంతంగా ప్రాణాలు కోల్పోతుంటే ప్రభుత్వం చోద్యం చూడటం శోచనీయమని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో గురుకులాలు దేశానికే రోల్ మోడల్‌గా నిలిచాయని సురభివాణీ దేవి అన్నారు. అలాంటి గురుకులాలు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోజురోజుకీ దిగజారడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# జమ్మలమడుగులో ఉద్రిక్తత

### జేసీ బ్రదర్స్ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి వర్గాల మధ్య వివాదం

### అప్రమత్తమైన పోలీసులు

**కడప జిల్లా, నవంబర్ 28 (ఆర్ఎన్ఎ):** జమ్మలమడుగులో నియోజక వర్గ పరిధిలో ఉద్రిక్తత కొనసాగుతోంది. ఆర్టీపీపీ నుంచి ఫ్లైయాస్ పౌడర్ తాడిపత్రికి తరలించే విషయంలో జేసీ బ్రదర్స్ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి వర్గాల మధ్య వివాదం నడుస్తోంది. రెండు రోజులుగా ఇరు వర్గల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఆ చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. అటు తాడిపత్రి నుంచి జేసీ వర్గీయులు మళ్లీ వస్తున్నారన్న సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందు జాగ్రత్తగా పోలీసు బలగాలు మొహరించాయి. అనంత పురం, కడప జిల్లా బోర్డర్ అయిన కొండాపురం మండలంలో చెక్ ఫోస్ట్ ఏర్పాటు చేశారు. ఆర్టీపీపీ నుండి ఫ్లయాస్ పౌడర్‌ను తాడిపత్రికి తరలించే విషయంలో జేసీ బ్రదర్స్ ఆదినారాయణ వర్గాల మధ్య వివాదం నడుస్తోంది. కాగా జేసీ దివాకర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి.. ఇద్దరూ కూటమి నేతలే కావడం విశేషం. జేసీ దివాకర్‌రెడ్డి తాడిపత్రికి చెందిన టీడీపీ నాయకుడు, ఆదినారాయణరెడ్డి బీజేపీ ఎమ్మెల్యే. వీళ్లిద్దరి మధ్య ఫ్లైయాష్ తరలింపునకు సంబంధించిన ఒప్పందంపై విభేదాలు తలెత్తాయి. జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలోకి ఆర్టీపీపీ వస్తుంది. దీంతో తమ నియోజకవర్గంలో ఏం జరిగినా తమ కనుసన్నల్లోనే జరగాలని ఆదినారాయణరెడ్డి భావిస్తున్నారు. అయితే తాడిపత్రి నియోజకవర్గంలోని సిమెంట్ పరిశ్రమలకు ఆర్టీపీపీ నుంచి జేసీ దివాకర్‌రెడ్డి వర్గీయుల వాహనాలు ఫ్లైయాష్ తరలిస్తున్నాయి. దీనిపై ఒప్పందం కుదరకపోవడంతో జేసీ దివాకర్‌రెడ్డి వాహనాల్ని ఆర్టీపీపీకి ఎట్టి పరిస్థితుల్లో రానివ్వకూడదని ఆదినారాయణరెడ్డి వర్గీయులు పంతం పట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం జేసీ దివాకర్‌రెడ్డి వాహనాలు ఆర్టీపీపీకి వస్తున్నాయని తెలిసి, ఆర్టీపీపీ సమీపంలోని కలమల్ల వద్ద ఆదినారాయణ రెడ్డి వర్గీయులు భారీగా మోహరించారు. వస్తే అడ్డుకోడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ విషయం తెలిసిన పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ బందోబస్తు ఏర్పాటు చేశారు. బూడిద తమ దగ్గర ఉంది కాబట్టి తమ వాహనాలతో తరలిస్తామని ఆదినారాయణరెడ్డి వర్గీయులు అంటున్నారు. కానీ తరలించేది తాడిపత్రికి కాబట్టి తమ వాహనాల్లోనే తీసుకువస్తామని జేసీ ప్రభాకర్ రెడ్డి అంటున్నారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య పంచాయతీ పెరిగిపోయింది. దీంతో జేసీ వాహనాలు వస్తే అడ్డుకుని తీరుమామని ఆదినారాయణ రెడ్డి వర్గీయులు అంటున్నారు.

### 1500 అధికారులకు

## సామాజిక పెన్షన్...

### వడ్డీతో సహా వసూలు చేయాలని మంత్రి ఆదేశం

తిరువనంతపురం: వృద్ధులు, వికలాంగుల వంటి సమాజంలోని బలహీన వర్గాలకు ఇచ్చే సామాజిక భద్రత పింఛన్‌ను ప్రభుత్వ అధికారులు పొందుతున్నారు. వారికి వచ్చే జీతంతోపాటు సర్కారు నుంచి వచ్చే రూ.1600 కూడా అక్రమంగా అందుకుంటున్నారు. కేరళలలో 1498 మంది ప్రభుత్వ ఉద్యోగులు సామాజిక పెన్షన్ అందుకుటున్నట్లు గుర్తించారు. వారిలో గెజిటెడ్ అధికారులు, కాలేజీ ప్రొఫెసర్లు కూడా ఉన్నారు. అర్హుల్కెన వారికి మాత్రమే పింఛను అందేలా చూడాలని ఆర్థిక శాఖ ఆదేశాల మేరకు ఇన్ఫర్మేషన్ కేరళ మిషన్ నిర్వహించిన ఆడిట్‌లో ఈ అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. కేరళ ప్రభుత్వం రాష్ట్రంలోని వివిధ వర్గాలకు చెందిన దాదాపు 62 లక్షల మందికి నెలవారీ పెన్షన్‌గా రూ.1,600 అందిస్తున్నది. కాగా, అక్రమాల నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా పెన్షన్ పొందిన ఉద్యోగుల నుంచి వడ్డీతో సహా వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతోపాటు సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్థిక మంత్రి కేఎన్ బాలగోపాల్ ఆదేశించారు. అనర్హులను గుర్తించేందుకు తదుపరి పరిశీలన కొనసాగుతుందని వెల్లడిరచారు. సంక్షేమ వ్యవస్థ సమగ్రతను కాపాడుతూ అర్హుల్కెన లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి మోసాలను వెలికితీసేందుకు వివిధ స్థాయిల్లో తనిఖీలను ఇకపై కొనసాగిస్తామని చెప్పారు.


## రాంగోపాల్ వర్మ క్వాష్ పిటిషన్ వాయిదా



**అమరావతి:** ప్రముఖ టాలీవుడ్ డ్కెరెక్టర్ రాంగోపాల్ వర్మ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై హైకోర్టులో విచారణ వచ్చే సోమవారానికి వాయిదా పడిరది. ఏజీ వచ్చి వాదనలు వినిపిస్తారని, అందుకు సమయం కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరిన మీదట న్యాయమూర్తి విచారణను వాయిదా వేశారు. ఈ సందర్భంగా ఆర్జీవీ తరఫు న్యాయవాదుల వాదనలు వినిపిస్తూ ఒకే అంశంపై పలుచోట్ల కేసులు పెడుతు న్నారంటూ ఆరోపించారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్‌పై ఫొటోలు మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టినందుకుగాను రాంగోపాల్ వర్మపై ఒంగోలు, విశాఖ, గుంటూరు జిల్లాలో కేసులు నమోదయ్యాయి. ఈ కేసులపై పోలీసులు రెండు సార్లు నోటీసులు అందించినా వర్మ విచారణకు హాజరు కాకపోవడంతో పోలీసులు హైదరాబాద్, తమిళనాడులో గాలింపులు ప్రారంభించారు. ఇప్పటికే నాలుగురోజులు కావస్తున్న ఆర్జీవీ జాడను పోలీసులు కనుగొనలేక పోతున్నారు. ఈ క్రమంలో హైకోర్టులో ఆర్జీవీ ముందస్తు బెయిల్ కోరుతూ పిటిషన్ వేయగా గత మంగళవారం కోర్టు విచారణ జరిపి వేసింది.

### విశాఖను భయపెడుతున్న

## డయేరియా కేసులు



అమరావతి): మహా విశాఖ నగర పాలక సంస్థలో డయేరియా కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో చాలావరకు భయాందోళనలు నెలకొన్నాయి. విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం నగరంలో డయేరియా కేసులు ఒక్కసారిగా 13 నుంచి 16 వరకు నమోదయ్యాయి. దీంతో నగరంలో భయాందోళనలు మొదలయ్యాయి. సాధారణంగా చలికాలం మొదట్లో, వర్షాకాలం మధ్యలో ఎక్కువగా డయేరియా కేసులు నమోదు అవుతుంటాయి. అయితే ఈ శీతాకాలం సీజన్లో ప్రస్తుతం 16 కేసులు నమోదు అవడంతో అధికారులు కూడా అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా ఎందుకు 16 కేసులు నమోదు అయ్యాయనే విషయం మీద ఇప్పటికే విచారణ మహా విశాఖ నగర పాలకసంస్థ (జీవీఎంసీ) పరిధిలో 98 వార్డులు ఉన్నాయి. ఈ 98 వార్డుల్లో మురికివాడలనేవి చాలా తక్కువగా ఉన్నాయి. 98 వార్డుల్లో 15 నుంచి 20 కి లోపే వేళ్లపై లెక్కపెట్టుకునేలా మాత్రమే మురికివాడల్లో నివసించే ప్రజలు ఉంటున్నారు. అటు గాజువాక నుంచి ఇటు భీమిలి వరకు చాలా వరకు ప్రాంతాల్లో శానిటేషన్ సిబ్బంది అప్పటికప్పుడు పరిశుభ్రత చర్యలు చేపడుతూ వస్తుంది. ముఖ్యంగా ఉదయం ఇళ్ల వద్ద చెత్తలు తీసే దగ్గరనుంచి సాయంత్రం వరకు చాలా ప్రాంతాల్లో నిల్వ నీరు లేకుండా చేస్తోంది. ఇక డయేరియా ఎక్కువగా వచ్చేది నిల్వనీరు, మురుగునీటి వల్లేనన్న సంగతి తెలిసిందే. ఈ అపరిశుభ్ర నీటిని ఆశ్రయించి దోమలు, ఈగలు వంటి కీటక జాతి పుడుతుంది. ఇందులో కొన్ని రకాల దోమల వల్ల డయేరియా కేసులు వచ్చే అవకాశం నేపథ్యంలో ప్రస్తుతం అన్నిచోట్ల కూడా శానిటేషన్‌ను తీవ్రతరం చేసింది జీవీఎంసీ. ప్రస్తుతం విశాఖపట్నం, గోపాలపట్నం అలాగే 104 ఫోర్ ఏరియా ప్రాంతంలో డయేరియా కేసులు నమోదయ్యాయి. దాదాపు 16 వరకు కేసులు నమోద్కెనట్టు అధికారికంగా అధికారులు ధృవీకరించారు. వీరందరికీ చికిత్స అందిస్తున్నారు. వీరిలో 13 మందికి ప్రస్తుతం ఏ ప్రాణాపాయం లేదని, కోలుకున్నారని అధికారులు చెబుతున్నారు. మరో ముగ్గురు పరిస్థితి కాస్త ఇబ్బందిగా ఉన్నప్పటికీ వారు కూడా కోలుకుంటారని జీవీఎంసీ అధికారులు చెబుతున్నారు. మరోవైపు ఈ విషయంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జగదీశ్వరరావు ప్రత్యేక చర్యలు చేపట్టారు. డయేరియాకి గుర్కెన 16 మంది బాధితులను విశాఖ కెజిహెచ్ కి తరలించి ప్రత్యేక వైద్యం అందించారు. చికిత్స అందించి 13 మందిని ఇప్పటికే ప్రాణాపాయం లేకుండా చేశారు. మిగతా ముగ్గురిని కూడా రేపు డిశ్చార్జ్ చేస్తామని ఎవరికీ ప్రాణాపాయం లేదని డిఎంహెచ్‌వో జగదీశ్వరరావు చెబుతున్నారు. అయితే ఇది ఎందువల్ల వచ్చిందనే విషయం మీద ఇప్పటికే విచారణ చేశామని, వీళ్లందరికీ ఫుడ్ పాయిజన్ వల్ల మాత్రమే డయేరియా వచ్చిందని అంటున్నారు. ముఖ్యంగా దోమల కారణంగా ఏ డయేరియా కేసు నమోదు కాలేదని, కేవలం ఫుడ్ పాయిజన్ వల్ల మాత్రమే ఈ 16 కేసులు నమోదయ్యాయని అంటున్నారు. ఇవి కూడా రేపు సాయంత్రం కల్లా మొత్తం క్లియర్ అయిపోతాయని డిఎంహెచ్‌వో జగదీశ్వరరావు చెబుతున్నారు.

# కొత్తగా మద్యం పాలసీని ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వం

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం కొత్తగా మద్యం పాలసీని ప్రవేశపెట్టింది. కొత్తగా ప్రవేశపెట్టిన మద్యం పాలసీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం వచ్చి చేరింది. కొత్త మద్యం పాలసీలో భాగంగా కర్నూలు జిల్లాలో 99 మద్యం దుకాణాలకు గాను 3045 దరఖాస్తులు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం కొత్తగా మద్యం పాలసీని ప్రవేశపెట్టింది. కొత్తగా ప్రవేశపెట్టిన మద్యం పాలసీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం వచ్చి చేరింది. కొత్త మద్యం పాలసీలో భాగంగా కర్నూలు జిల్లాలో 99 మద్యం దుకాణాలకు గాను 3045 దరఖాస్తులు వచ్చాయి. కర్నూలు జిల్లా మద్యం దుకాణాల టెండర్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సుమారు 60,90,00,000 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చి చేరింది. అయితే ఈ మద్యం అమ్మకాలకు సంబంధించి టెండర్ల ద్వారా లైసెన్సులు పొందిన వ్యాపారస్తుల మాత్రమే మద్యం అమ్మకాలు చేపట్టేలా చర్యలు చేపట్టినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతుంది. మరోవైపు కర్ణాటక బార్డర్ సమీప గ్రామాల్లో అక్రమ మద్యం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. దీంతో గ్రామీణ ప్రాంతంలో తాగడానికి సరైన మంచి నీరు లేకపోయినా మద్యం మాత్రం ఏరులై పారుతుందని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కర్నూలు జిల్లాకు పక్కనే తుంగభద్ర నది ఉన్నా ఎన్నో దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతంలో తాగడానికి గుక్కెడు మంచినీళ్లు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచినీళ్ల కోసం కిలోమీటర్ల మేర ప్రయాణించి నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి కర్నూలు జిల్లాలో చాలా గ్రామాలకు ఏర్పడిరదన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా గ్రామీణ ప్రాంతంలో ఈ నీటి సమస్యను మాత్రం తీర్చలేక పోతున్నారన్నారు. కానీ మద్యం మాత్రం ఏరులై పారుతుంది. దీని ద్వారా రోజంతా కష్టపడి నాలుగు రూపాయలు సంపాదిస్తే అదంతా మద్యానికే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిరది. దీంతో ఇంట్లో మహిళలు వంటలు వండుకోవడానికి కూడా డబ్బులు మిగలడం లేదని సంపాదించినదంతా మగవారు మద్యానికి బానిసై డబ్బును మద్యానికి వెచ్చేస్తే మూడు పూటలా భోజనం చేసేందుకు కూడా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నేటికీ తలెత్తుతుందని శ్రీనివాస నగర మహిళలు వాపోయారు. వీటన్నింటికీ కారణం గ్రామీణ ప్రాంతంలో ఆక్రమంగా ఏర్పాటు అయ్యే ఈ బెల్ట్ షాపుల ద్వారానే ఏర్పడుతుందని కాబట్టి ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి గ్రామీణ ప్రాంతంలో అదేవిధంగా అక్రమ మద్యాన్ని అమ్ముతున్నటువంటి వారిపై దృష్టి సారించి గ్రామీణ ప్రాంతంలో బెల్ట్ షాపులు లేకుండా అక్రమ మద్యాన్ని అరికట్టాలని మహిళలు కోరుతున్నారు.

# ప్రతీ పథకానికి రేషన్ కార్డు తప్పని సరి

## సూపర్ సిక్స్ పథకాలకూ కార్డు ఉండాల్సిందే.. ప్రతి ఒక్కరికీ సంక్రాంతిలోపు రేషన్ కార్డు



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించింది. వాటిని అమలు చేయడానికి తగిన ప్రణాళికలను రూపొందించే పనిలో ఉంది. అయితే అంత కంటే ముందు ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. చంద్రబాబు సర్కారు ఇప్పటి వరకు అమలు చేస్తున్న పథకాలు, లబ్ది పొందుతున్న వారికి కొత్త కండీషన్ పెట్టింది. ఇకపై రాష్ట్రంలో స్టూడెంట్స్‌కి ఫీజ్ రీయింబర్స్‌మెంట్, గృహిణులకు దీపం-2 పథకం వర్తింపజేయాలన్నా..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగిన ప్రతీ ఒక్కరు రేషన్ కార్డు కలిగి ఉండాలని ఏపీ ప్రభుత్వం తేల్చి చెప్పింది. అర్హులైన వాళ్లలో రేషన్ కార్డులు లేని వారికి సంక్రాంతిలోగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లుగా తెలుగుదేశం పార్టీ వెబ్ సైట్లో పెట్టడం జరిగింది. ప్రభుత్వం ఏదైనా సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే దానికి సంబంధించి ఎవరు అర్హులు అనే విషయాన్ని గుర్తించడం ముఖ్యం. అందుకే ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఇప్పుడు మరో నిర్ణయం తీసుకుంది.రాష్ట్రంలో ఫించన్ తీసుకునే వాళ్ల దగ్గర నుంచి ఫీజ్ రీయింబర్స్‌మెంట్ విద్యార్థులు, దీపం-2 పథకం లబ్దిదారులు తప్పని సరిగా రేషన్ కార్డు కలిగి ఉండాలని నిర్ణయించింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవి కావాలన్నా రేషన్ కార్డు తప్పనిసరి. ఏపీలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్రాంతి లోపు రేషన్ కార్డు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించినట్లుగా టీడీపీ వెబ్ సైట్లో పెట్టడం జరిగింది. ఇప్పటికే ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియను మొదలుపెట్టింది. అర్హులైన వారు డిసెంబర్ 2 నుంచి 28వ తేది వరకు అప్లై చేసుకోవాలని సూచించింది. ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్నవారికి కూడా కొత్త కార్డులు మంజూరు చేయనుంది. ఇప్పటి వరకు రేషన్ కార్డులు ఉన్నవారికి కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం వెనుక అర్థం ఏమిటంటే గతంలో సీఎంలుగా పని చేసిన వారి ఫోటోలను తొలగించి ..ఏపీ ప్రభుత్వ గుర్తింపు ఫోటోతో కార్డుల్లో కొత్తగా చేరిన సభ్యులు, లేదంటే లేని వ్యక్తుల పేర్లను తొలగించి అప్‌డేట్ చేయనుంది.

## దక్షిణ కొరియాలో భీకర హిమపాతం
# డజన్ల సంఖ్యలో విమానాలను రద్దు
## మంచు దుప్పటిలో సియోల్ నగరం

సియోల్: దక్షిణ కొరియా రాజధాని సియోల్ నగరంలో.. వరుసగా రెండో రోజు తీవ్ర స్థాయి హిమపాతం కురిసింది. దీంతో ఆ నగరం అంతా మంచు దుప్పటి పరిచినట్లు అయ్యింది. డజన్ల సంఖ్యలో విమానాలను రద్దు చేశారు. బోట్లు కూడా రద్దు అయ్యాయి. చలి తీవ్రత తట్టుకోలేక కనీసం అయిదు మంది మృతిచెంది ఉంటారని భావిస్తున్నారు. గడిచిన శతాబ్ధ కాలంలో ఇంత భారీ స్థాయిలో హిమపాతం కురవడం ఇది మూడోసారి. రికార్డుల ప్రకారం 1907 నుంచి ఇప్పటి వరకు మూడుసార్లు మాత్రమే సియోల్‌లో ఈ స్థాయిలో మంచు కురిసింది. నగరంలోని అనేక ప్రాంతాల్లో సుమారు 40 సెంటీమీటర్ల మేర మంచు పేరుకుపోయింది. దీంతో దాదాపు 140 విమానాలను రద్దు చేశారు. గ్యాంగ్వాన్ ప్రావిన్సులోని వోంజు నగరంలో సుమారు 53 వాహనాలు ఒకదాన్ని ఒకటి ఢీకొన్నాయి. ఆ ఘటనలో 11 మంది గాయపడ్డారు. సియోల్‌లోని ప్రధాన విమానాశ్రయం ఇంచియాన్‌లో రాకపోకలకు అంతరాయం ఏర్పడిరది. విమానాలు దాదాపు రెండు గంటల పాటు ఆలస్యంగా నడిచాయి. గియాంగి ప్రావిన్సులో ఉన్న వందలాది స్కూళ్లను మూసివేశారు. పొరుగుదేశమైన ఉత్తర కొరియాలో కూడా తీవ్ర స్థాయిలో మంచు కురిసింది. సుమారు 10 సెంటీమీటర్ల మేర మంచు పేరుకుపోయింది.

## 90 మిస్సైళ్లు, 100 డ్రోన్లతో అటాక్ చేశాం:

మాస్కో: ఉక్రెయిన్‌పై బుధవారం రాత్రి రష్యా అటాక్ చేసింది. సుమారు 90 క్షిపణులు, 100 డ్రోన్లతో .. గత రాత్రి ఉక్రెయిన్‌పై దాడి చేశామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్(%ఎశ్రీఖఽఱఎఱతీ ూబ్‌ఱఅ%) తెలిపారు. బ్రిటన్, అమెరికా ఆయుధాలతో ఉక్రెయిన్ దాడి చేసిన నేపథ్యంలో.. తాము ప్రతిదాడికి దిగినట్లు పుతిన్ వెల్లడించారు. ఉక్రెయిన్‌లో టార్గెట్లను సెలెక్ట్ చేసుకుని దాడి చేస్తున్నట్లు చెప్పారు. అయితే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా ఈ విషయాన్ని క్షిపణులు, డ్రోన్లతో రష్యా దాడి చేసినట్లు ఆయన ఒప్పుకున్నారు. లుటస్కీ, వోలిన్ పట్టణాలపై భీకర దాడి జరిగింది. ధ్వంసమైన ప్రదేశల్లో ఫైర్‌ఫైటర్లు సహాయక చర్యలు చేపడుతున్నారు. ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను టార్గెట్ చేయడం వల్ల వోలిన్ ప్రాంతంలో సుమారు రెండు లక్షల మంది విద్యుత్తు సరఫరాకు దూరం అయ్యారు. కొత్తగా డెవలప్ చేసిన ఓరెష్నిక్ బాలిస్టిక్ క్షిపణితో ఉక్రెయిన్‌పై దాడి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కూడా పుతిన్ స్పష్టం చేశారు. ప్రస్తుతం భారీ సంఖ్యలో ఆ క్షిపణులను రష్యా తయారు చేస్తున్నది. అణు సామర్థ్యం కలిగిన ఆ క్షిపణి.. ధ్వని కన్నా 10 రెట్ల అధిక వేగంతో ప్రయాణించగలదు.

## వయనాడ్ ఎంపీగా ప్రియాంకగాంధీ ప్రమాణస్వీకారం

**ముంబై:** కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంకా గాంధీ వయనాడ్ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా ప్రియాంక తన తల్లి, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ, సోదరుడు, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో కలిసి పార్లమెంట్‌కు చేరుకున్నారు. లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ఆమెతో ప్రమాణం చేయించారు. పోడియం వద్దకు వెళ్లిన ప్రియాంక.. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు. తొలిసారి లోక్‌సభలో అడుగుపెట్టిన ప్రియాంక.. చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి సోనియా, రాహుల్‌తోపాటు.. ప్రియాంక పిల్లలు రైహాన్ వాద్రా, మిరయా వాద్రా కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా తన తల్లికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన అత్యధిక మెజార్టీ రికార్డును ఆమె తుడిచివేశారు.

## సర్వేలో సీఎం వివరాలు నమోదు

**హైదరాబాద్:** సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి వివరాలు నమోదు చేయించుకున్నారు. ఎన్యుమరేటర్‌లు, అధికారులు ఆయన వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వే పురోగతిపై సీఎం అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి స్పందన ఎలా ఉందని ఆరా తీశారు. హైదరాబాద్ పరిధిలో వీవీఐపీలు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులు కచ్చితంగా సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. వీలైనంత త్వరగా కుల సర్వే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# విద్యార్థులకు నాణ్యత లేని భోజనం..

### గురుకుల సిబ్బందికి కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చివాట్లు

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు



**హైదరాబాద్:** రాష్ట్రంలోని గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనల నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గురుకులాన్ని గురువారం మధ్యాహ్నం సందర్శించారు. ప్రభుత్వం నుంచి బిల్లులు తీసుకుంటున్నప్పుడు.. విద్యార్థులకు సరిపడా భోజనం ఎందుకు పెట్టడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఆ గురుకులంలో ఉండే విద్యార్థులకు రెండు గిన్నెల నిండా అన్నం వండితే సరిపోతుంది.. కానీ ఒకే గిన్నెలో అన్నం మాత్రమే ఎందుకు వండుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నం ఉడకలేదని, నీళ్ల పప్పు, నీళ్ల చారు ఎందుకు వడ్డిస్తున్నారని ప్రశ్నించారు. మెనూ ప్రకారం వారంలో రెండు రోజులు విద్యార్థులకు నాన్ వెజ్ పెట్టాల్సి ఉండగా, నెలలో ఒకే రోజు నాన్ వెజ్ పెడుతున్నారని తెలిసి గురుకుల సిబ్బందిపై జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులంలోని విద్యార్థుల కోసం 30 లీటర్ల పెరుగు వాడాల్సి ఉండగా, కేవలం ఆరు లీటర్ల పెరుగుతో సరిపెట్టడంపైనా సిబ్బందిని నిలదీశారు. వారానికి ఐదు కోడి గుడ్లు ఇవ్వడం లేదని విద్యార్థులు చెప్పడంతో.. దానిపైనా గురుకుల సిబ్బందిని జీవన్ రెడ్డి నిలదీశారు. తన పరిశీలనలో వెల్లడైన సమస్యలను కలెక్టర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తానని ఆయన స్పష్టం చేశారు.

## మెలోడీ ఆఫ్ ది ఇయర్

# 'నానా హైరానా' ఆగయా..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ టైటిల్ పాత్రలో సంచలన దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. భారీ అంచనాల నడుమ 2025 సంక్రాంతికి విడుదలవుతున్న పాన్ ఇండియా మూవీ ఇది. ఈ చిత్రం తెలుగు, తమిళ, హిందీ భాషల్లో సంక్రాంతి కానుకగా జనవరి 10న గ్రాండ్‌గా విడుదలయ్యేందుకు సిద్ధమవుతోంది. తాజాగా ఈ చిత్రం నుంచి మెలోడీ ఆఫ్ ది ఇయర్ అయిన రొమాంటిక్ సాంగ్‌ని మేకర్స్ వదిలారు. తెలుగులో 'నా నా హైరానా'.. హిందీలో 'జానా హైరాన్ సా'.. తమిళంలో 'లై రానా' అంటూ మెలోడీ ఆఫ్ ది ఇయర్‌గా ఈ పాట ప్రేక్షకులను సమ్మోహనపరుస్తోంది. ఈ పాటను తెలుగులో రామజోగయ్యశాస్త్రి రాయగా, తమిళంలో వివేక్, హిందీలో కౌశర్ మునీర్ రాశారు. ఈ పాటకు సంబంధించి ఇప్పటికే విడుదలైన బీటీఎస్ కూడా ప్రేక్షకుల నుంచి మంచి స్పందనను రాబట్టుకున్న విషయం తెలిసిందే. ఇక రామ్ చరణ్, కియారా అద్వానీ జోడీ పాటలోని స్వచ్ఛతను హావభావాల రూపంలో పలికించారు.

ప్రభాస్ లాంటి కొడుకు కావాలి: 'దేవర' మదర్

పాట విషయానికి వస్తే.. ప్రేమలో ఉన్న హీరో హీరోయిన్లు ఒకరిపై ఒకరికి మనసులోని ప్రేమ భావాలను పదాల రూపంలో అందంగా అమర్చినట్లు ఈ పాటకు లిరిక్స్ కుదిరాయి. ఇక మేకింగ్ విషయానికి వస్తే శంకర్ మరోసారి పాటలను చిత్రీకరించటంలో తనకు తానే సాటి అని ఈ 'నా నా హైరానా' పాటతో నిరూపించుకున్నారు. న్యూజిలాండ్‌లో ఈ పాటను ఇండియాలోనే ఇప్పటి వరకు ఎవరూ చిత్రీకరించని విధంగా రెడ్ ఇన్‌ఫ్రా కెమెరాతో చిత్రీకరించారు. ఒక్కో సన్నివేశం ఒక్కో పెయింటింగ్‌లా విజువల్ బ్యూటీతో పాట మనసుని ఆహ్లాద పరుస్తోంది. మళ్లీ మళ్లీ చూడాలని అనిపించేంత గొప్పగా పాటలోని ప్రతీ ఫ్రేమ్ ఉంది. ఇక మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఈ పాటను ఫ్యూజన్ మెలోడీ (వెస్ట్రన్, కర్ణాటిక్ కాంబో)గా ట్యూన్ చేశారు. అలాగే బర్న్ టోన్స్‌ను ఉపయోగించారు.. రెండు మోనో టోన్స్‌ను ఓ స్టీరియో సౌండ్‌గా మార్చి ఈ పాటలో ఉపయోగించటం విశేషం.





సోయగం
Soyagam